

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్

గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com



సక్రమంగా పోలింగ్ నిర్వహణకు
కట్టుదిట్టమైన చర్యలు

- సీనియర్ డీఈసీ నీతిష్ వ్యాస్

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సక్రమంగా జరిగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సీనియర్ డీఈ సి నీతిష్ వ్యాస్ అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీతిష్ వ్యాస్ మాట్లాడుతూ... నూతన ఓటర్లకు ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ సకాలంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ నివేదిక వివరాలను సమర్పించాలని అన్నారు. జిల్లాలో ఉన్న చివరి ఓటరు వరకు తప్పనిసరిగా ఓటరు

▸ మిగతా2లో...

మానుకోటలో బీఆర్‌ఎస్‌కు ఎదురుగాలి !

- 'సిట్టింగ్'ల అవస్థలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల్లో అధికార బీఆర్ఎస్ పార్టీకి ఎదురుగాలి వీస్తుంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు బానోతు శంకర్‌నాయక్, డీఎస్ రెడ్యానాయక్‌లపై తీవ్ర వ్యతిరేకత వస్తుండడంతో పార్టీ శ్రేణులు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. 2014లో తొలిసారి మహబూబాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన శంకర్‌నాయక్ 2018లోనూ గెలిచాడు. ఈ తాజా ఎన్నికల్లో విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే కావాలని ఉవ్విళ్లూరుతు న్నారు. ఇదిలా ఉంటే డోర్నకల్ నియోజకవర్గం నుండి ఇప్పటి వరకు 6 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థి డీఎస్ రెడ్యానాయక్ ఏడోసారి ఎమ్మెల్యే అయి స్వ ర్గీయ యతిరాజారావు రికార్డును సమం చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వీరిద్దరికీ ఈ ఎన్నికలు కీలకంగా మారాయి. క్షేత్రస్థాయిలో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత వుండడం గమనార్హం. బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల్లోనూ అభ్యర్థులపై తీవ్ర అసంతృప్తి వుండడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులు గెలవడానికి తీవ్రంగా ప్రయాసపడుతున్నా క్షేత్రస్థాయిలో నాయకత్వం మధ్య సమన్వయం లోపించి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.





మహబూబాబాద్ జిల్లాలోని మహబూబాబాద్ (ఎస్టీ), డోర్నకల్ (ఎస్టీ) నియోజకవర్గాల్లో ఈసారి ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. అధికార బీఆర్ఎస్ అభ్యర్థులు బానోతు శంకర్‌నాయక్ విజయం సాధించి హ్యాట్రిక్ ఎమ్మెల్యే కావాలని ప్రయత్నిస్తుండగా, ఏడోసారి ఎమ్మెల్యే అయి యతిరాజారావు రికార్డును సమం చేయాలని డీఎస్ రెడ్యానాయక్ తపిస్తున్నారు. ఈ రెండు నియోజకవర్గాలు ఎస్టీ రిజర్వ్ కావడం గమ నార్హం. అధికార బీఆర్ఎస్‌లో ఈ రెండు నియోజక వర్గాల్లో పార్టీ అభ్యర్థుల పట్ల తీవ్ర వ్యతిరేకత వుంది. అంతకంటే ముందు బిఆర్ఎస్ పార్టీలోనే అభ్యర్థుల పట్ల తీవ్ర అసమ్మతి వుండడం విశేషం. ఒకే సామాజిక వర్గా నికి చెందిన సిట్టింగ్ ఎమ్మెల్యేలపై అదే సామాజిక వర్గా నికి చెందిన ఓటర్లు తీవ్ర వ్యతిరేకతతో ఉండడం గమనార్హం.

మహబూబాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్‌కు పార్టీలో, బయట తీవ్ర అసమ్మతి వుంది. ఇక్కడ పార్టీ టికెట్‌ను ఆశించిన ఎంపి మాలోత్ కవితకు, శంకర్‌నాయక్‌ల మధ్య తీవ్ర విభేధాలున్నాయి. నియోజకవర్గంలో బీఆర్ఎస్ రెండు వర్గాలుగా చీలిపోయింది. పార్టీ కార్యక్రమాలను సైతం వేర్వేరుగా చేసిన విషయం విదితమే. పార్టీ నాయకత్వం సూచనలతో తాజాగా ఎవరి పనులు వారు చేసుకుంటున్నా బీఆర్ఎస్ అభ్యర్థి పట్ల నియోజకవర్గంలోని నేతలకు తీవ్ర వ్యతిరేకత ఉంది. ఈ క్రమంలోనే నెల్లికుదురు మండలం పరిధిలో శంకర్‌నాయక్‌కు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నేతలు సమావేశమయ్యారు. పార్టీలో అసమ్మతి శంకర్ నాయక్‌కు తలనొప్పిగా

▸ మిగతా2లో...

ఎద్దు ఎవుసం తెలియనోళ్లు కాంగ్రెసోళ్లు : మంత్రి కేటీఆర్



నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఎద్దు, ఎవుసం తెలియనోళ్లు కాంగ్రెసోళ్లు అని బీఆర్ఎస్ నేత కేటీఆర్ ఎద్దేవా చేశారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బస్టాండ్ అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం సాయంత్రం హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌ను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో రూ.9000 కోట్లతో సతీష్ కుమార్ అభివృద్ధి చేశారని తెలిపారు. 55 ఏండ్లు పరిపాలించిన కాంగ్రెస్ వాళ్లు సోయిలేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ధరణి వద్దంటున్న కాంగ్రెస్ వాళ్లు మళ్లీ పట్వారి వ్యవస్థను తీసుకు వస్తారని పేర్కొన్నారు. అన్ని వస్తువుల ధరలు పెంచిన బీజేపీని డిపాజిట్ రాకుండా చేయాలన్నారు. కొద్ది రోజుల్లోనే గౌరవెల్లి ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు కాంగ్రెస్ కావాలో కరెంట్ కావాలో ఆలోచించాలని

▸ మిగతా2లో...

అభివృద్ధి చేసి అడుగుతున్న ఆదరించండి

- బీఆర్ ఎస్ నియోజకవర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

నియోజకవర్గ పరిధిలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదరించాలని అడుగుతున్నానని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఆకినపల్లి, ఇప్పలపల్లె, పోతుగళ్ళు,బద్దంపల్లి, కొరికిషాల, గణేష్ పల్లె, పెద్దకోమటి పల్లి, పర్లపల్లి, మొగుళ్ళ పల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజా ఆశీర్వదయాత్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవ రాజు సారయ్యతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరదా గా రాజకీయాలు చేయడానికి రాలేదని యువ జన విభాగం నుంచే రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించి ఇంతటి స్థాయికి వచ్చానన్నారు. ఎమ్మెల్యే బాధ్యతలు చేపట్టి సమస్యలు



అన్నింటినీ ఒక్కొక్కటిగా పూర్తి చేశానన్నారు. రాష్ట్రంలో మూడోసారి బీఆర్ఎస్ జెండా ఎగరడం తథ్యమన్నారు. 30 ఏళ్ల సుదీర్ఘ రాజకీయాల్లో పూర్తి స్థాయిలో ఉన్నానని భూపాలపల్లి మొదటి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అనేక సమస్యలతో ఈ నియోజకవర్గం ఉండేదని గెలిచిన తర్వాత ఒక్కొక్కటిగా పూర్తి చేసుకొని ఇప్పుడే ఓ స్థాయిలోకి చేరుకున్నామని ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వంలో సమైక్య పాలనలో జరిగిన నష్టాలన్నింటిని చేదించి దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న

▸ మిగతా2లో...

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఉద్యోగుల ఉసురు పోసుకున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క తెలిపారు. బుధవారం ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోనీ దొడ్ల,దొడ్ల-కొత్తూరు, షాపెల్లి,షాపెల్లి కొత్తూరు,కొండాయి, మల్యాల, గోగుపెల్లి,శివాపూర్, పెద్ద వెంకటాపురం, రాయబంధం కొమరం భీమ్ నగర్, పక్కా పురం, రాంనగర్, లంబాడి తండ, రామన్నగూడెం గ్రామాలలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ధనసరి సీతక్క జోరుగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ





అధికారంలోకి రాగానే ఉద్యోగస్తులకు ప్రతి నెల మొదటి తారీకు నాడు జీతాలు అందిస్తాం అన్నారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనకు కృషి చేస్తామని, నిరుద్యోగులను నిండా ముంచిన కేసీఆర్ చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, ఉద్యోగస్తులకు నెలనెల సమయానికి జీతాలు ఇవ్వని ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అన్నారు. వివిధ పార్టీలకు చెందిన 15 మంది సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడంతో వారికీ కండువా కప్పి పార్టీలోకి

▸ మిగతా2లో...

మద్యం డబ్బు సంచులతో వచ్చేవారిని తరిమికొట్టండి

- సీపీఐ(ఎం) అభ్యర్థిని ఆదరించాలి
- మోకు కనకారెడ్డి విస్తృత ప్రచారం

నవతెలంగాణ-జనగామ

మద్యం డబ్బు సంచులతో ప్రజల ముందుకు వచ్చే కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులను తరిమికొట్టాలని సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జనగామ పట్టణంలోని బాలాజీనగర్, జ్యోతినగర్, మిషన్ కాంపౌండ్ లో కృష్ణా కళామందిర్ ఏరియా, మాంకాలమ్మ గుడి ఏరియా, గమలవాడ, నాగులకుంట గిర్నిగడ్డ, లక్ష్మీబాయి కుంటలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం నిర్వహిస్తున్న అభ్యర్థి మోకు కనకారెడ్డికి ప్రజలు బతుకమ్మల,



కోలాటం ఆటలతో స్వాగతం పలికి ఆదరించారు. ఈ సందర్భంగా మోకుకనకారెడ్డి మాట్లాడుతూ.... తనను అసెంబ్లీకి పంపిస్తే ప్రజల ప్రశ్నించే గొంతుకనవుతానని అన్నారు. ఎప్పటికీ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందించి ప్రజా పోరాటాలకు ఊపిరినందిస్తానన్నారు. జనగామ నియోజకవర్గ సమగ్ర అభివద్ధికి

▸ మిగతా2లో...

c m y k

అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

గురువారం నవంబర్ 23, 2023 www.navatelangana.com

గండ్ర జ్యోతికి నిరసన సెగ....

నవతెలంగాణ-గణపురం



అధికార పార్టీ నాయకులకు ప్రచారంలో నిరసన సెగలు తలుగుతున్నాయి. బసవరాజు పల్లి గ్రామంలో వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతికి బుధ వారం ఆ గ్రామంలో నిరసన సెగలు తగిలాయి. గ్రామంలో గండ్ర జ్యోతి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డిని ఆదరించాలని ఇంటింటా ప్రచారం చేస్తూ పెద్ద ఎత్తున కోలా టాలతో చౌరస్తా వరకు వచ్చారు. గ్రామంలో సమావేశం ఏర్పా టు చేసి సర్పంచ్ చెరుకు కుమారస్వామి మాట్లాడుతుండగా మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. ఏమి పని చేశా వంటూ నిలదీశారు. దీంతో కంగు తిన్న సర్పంచ్ రోడ్లు వేశానని చెప్పేలోపే గండ్ర జ్యోతి మైక్ లాక్కొని మాట్లాడారు. ఇష్టం లేనివారు సమావేశానికి రావద్దని అనవసరంగా నిందలు వేయ డం సరికాదన్నారు. అప్పటికే అక్కడ ఉన్న పోలీసులు నిరసన కారులకు నచ్చచెప్పి సమావేశాన్ని కొనసాగించారు.

కట్టుదిట్టమైన చర్యలు

సమాచార స్లిప్పుల పంపిణీ చేయాలని. అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో పోటి చేసే అభ్య ర్థులకు తప్పనిసరిగా ఇంటి నుంచి ఓటు హక్కు వినియో గించుకునే ఓటర్ల జాబితా, అత్యవసర సేవల పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల జాబితా వివరాలను అందజే యాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి ఓటు సేకరణ వివరాలను ప్రతి రోజూ మీడియా ద్వారా తెలియజే యాలని అ న్నారు. పోలింగ్ రోజు విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యో గులు, ఇతర సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిం చాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఈవి ఎం యంత్రాల ర్యాండమైజేషన్ పూర్తి చేసి, ఈవిఎం కమి షనింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసి, వారికి అవ సరమైన శిక్షణ అందించాలన్నారు. ప్రతి అసెంబ్లీ నియో జకవర్గ పరిధిలో ఈవీఎం యంత్రాల డిస్ట్రిబ్యూషన్ కేం ద్రాలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవా లని అన్నారు. ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు మ ద్యం పంపిణీ జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఎన్ని కల తనిఖీలలో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. సి విజల్ యాప్ విని యోగంపై విస్తత ప్రచారం కల్పించాలని అన్నారు. పట్టణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో 100శాతం, గ్రామీణ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలో 60శాతం వెబ్ క్యాస్టింగ్ చేయాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమేరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల ప్రచా రం సంబంధించి సమావేశాలు, సభలు నిర్వహించుకు నేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధుల, అభ్యర్థుల నుంచి వచ్చే దరఖాస్తులకు ఎప్పటికప్పుడు సకాలంలో అను మతులు మంజూరు చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరి ష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎద్దు ఎవుసం తెలియనోళ్లు కాంగ్రెసోళ్లు : మంత్రి కేటీఆర్

పేర్కొన్నారు రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్కు 20 సీట్లు దాటవని జోస్యం చెప్పారు బి ఆర్ ఎస్ మేనిఫెస్టో ప్రతి పేదవాడికి లాభం చేకూర్చేలా ఉన్న దని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికులకు బీమా సౌకర్యం తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఐదు లక్షల బీమా సన్న బియ్యం టిఆర్ఎస్ ప్రభుత్వం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. సతీష్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించా లని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి, ఎంపీపీ జక్కుల అనిత రమేష్, జెడ్పీటీసీ వంగ రవి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదాం

ధనసరి సీతక్క ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రాగానే రైతులకు 2 లక్షల రుణమాఫీ క్విం టాకు 500 రూపాయల బోనస్, రైతులకు ఏడాదికి రూ.15000, రైతు కూలీలకు రూ.12000, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ప్రతి నెల మహిళకు రూ.2500 ఆర్థిక సహాయం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్. వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, బీడీ కార్మికులకు, గీతా కార్మికులు అందరికీ రూ.4000 చేయూత పెన్షన్ అమలు చేస్తామన్నారు. సీతక్క ఓట్ల కోసం వచ్చే నాయకురాలు కాదని జోరుగా ప్రచారం నిర్వహించారు. ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ కోర్డినేటర్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్ సూచనలమేరకు మండల అధ్యక్షులు చిటమట రఘు అధ్యక్షతనలో ప్రచార సమావేశ కార్యక్రమలు ఏర్పాటు చేశారు.

మానుకోటలో బీఆర్ఎస్‌కు ఎదురుగాలి !

పరిణమించింది. ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరిన నేపథ్యంలో శంకర్ నాయక్ తరుపున ప్రచారం చేస్తున్నా క్షేత్రస్థాయిలో ఆయనకు వ్యతిరేకంగా వ్యవహరి స్తున్నట్లు సమాచారం. ఇది ఆయాచితంగా కాంగ్రెస్‌కు అనుకూలించే అవకాశ మున్నట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. 2914 ఎన్నికల్లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసిన శంకర్ నాయక్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి మాలోత్ కవితపై 9 వేల 315 ఓట్లతో గెలిచారు. 2018లో తిరిగి బీఆ ర్ఎస్ నుండి పోటీ చేసిన శంకర్ నాయక్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి బలరాంనాయక్‌పై 13వేల534 ఓట్లతో విజయం సాధించారు. తాజా ఎన్ని కల్లో బీఆర్ఎస్ అభ్యర్థి బానోతు శంకర్‌నాయక్, కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్‌తో పోటీపడు తున్నారు.

'రెడ్యా' నోటిదురుసుతనం

డోర్నకల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి డిఎస్ రెడ్యానాయక్‌కు ఎదురే లేదని తొలుత అనుకున్నా ఎన్నికలు సమీపిస్తున్న కొలది ఆయనకు నియోజకవర్గంలో వ్యతిరేక పవనాలు వీస్తున్నాయన్నది స్పష్టమైంది. దీంతో 'రెడ్యా' నోటిదురుసుతనంతో నియోజకవర్గంలో మరింత వ్యతిరేకత మూటకట్టుకున్నాడు. ఎన్నికలకు నెల రోజుల ముందు ఆయన ప్రచారం ప్రారంభించిన నాటి నుండే తండాల్లో ఆయన్ను నిలదీయడం ప్రారంభమైంది. చాలా తండాల్లో 'మాకేం చేసినవని వస్తున్నవ్' .. అంటూ మహిళలు సైతం నిలదీయడంతో 'రెడ్యా' నోరు పారేసుకోవడం పరిపాటిగా మారింది. తాజాగా దంతాలపల్లి మండలంలో ప్రచారంలో స్థానిక అభ్యర్థిని నేనుండగా, స్థానికేతరుడికి ఓటు ఎలా వేస్తారు.. మీకు సిగ్గు లేదా ? అంటూ ప్రజలపై తన అక్కసు వెళ్లగక్కడం గమనార్హం. ఈ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో 'రెడ్యా'కు పాట్లు తప్పడం లేదు. 2014లో కాంగ్రెస్ అభ్యర్థిగానే రెడ్యానాయక్ పోటీ చేసి తన సమీప టిఆర్ఎస్ ప్రత్యర్థి సత్యవతిరాథోడ్‌పై 23 వేల 251 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించాక టిఆర్ఎస్‌లో చేరారు. అనంతరం 2018 ఎన్నికల్లో టిఆర్ఎస్ నుండి పోటీ చేసి తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి రామచంద్రనాయక్‌పై 17 వేల 381 ఓట్లతో గెలిచారు. ప్రతిసారి రెడ్యాకే ఓటేయాలా ? ఏం చేసిండు మాకు ? అంటూ తండావాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో వీరి గెలుపుపై ప్రతికూలత కనిపిస్తుంది.

మద్యం డబ్బు సంచులతో వచ్చేవారిని తరిమికొట్టండి







పాటుపడుతున్న అన్నారు.జనగామ జిల్లా కేంద్రంలో యువతకు ఉపాధి కోసం ఇండస్ట్రియల్ క్యారిడార్ను పోరాడి సాధిస్తానని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యోగ, ఉపా ధ్యాయ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఉద్య మిస్తున్న రైతాంగ ఉద్యమ నేత మోకు కనకారెడ్డిని అసెం బ్లీకి పంపించాలని కోరారు. ప్రజలు ఆదరించి గెలిపిస్తే అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, డబల్ బెడ్ రూమ్లో అందిస్తాము అన్నారు. జనగామ పట్టణంలో స్వచ్ఛమైన మంచినీరును అందిస్తాం అన్నారు. జనగామ పట్టణంలో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు, పట్టణంలో ఒకటో వార్డులోని అంబేద్కర్ కాలనీలో పార్కును అభివద్ధి చేసి చూపిస్తామన్నారు. అలాగే రంగప్ప చెరువును పర్య టక కేంద్రంగా ట్యాంకు బండ్ తీర్చిదిద్ది పట్టణ ప్రజల కు ఆహ్లాదాన్ని కల్పిస్తామన్నారు. శాశ్వతమైన వరద నీటికి, డ్రైనేజీని ఏర్పాటు చేసి ముస్లిం మైనార్టీలకు శాది ఖాన ని ర్మిస్తామన్నారు. జనగామ పట్టణంలో కోతులను షామీర్‌పేట వద్ద పార్కును ఏర్పాటు చేసి అందులో వాటికి ఆశ్ర యాన్ని కల్పించి శాశ్వతంగా పరిష్కారాన్ని చూపుతామ న్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి. రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, హనుమకొండ జిల్లా కన్వీనర్ చక్రపాణి కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య రాపర్తి సోమన్న సింగారపు రమేష్. జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ జిల్లా కమిటీ సభ్యులు. బూడిది గోపి బోడ నరేందర్ పొదల నాగరాజు యాకయ్య రమేష్ ఎండి షబానా. సీనియర్ నాయకులు ఎండి దస్తగిరి పాము కృష్ణమూర్తి, గంగాపురం మహేందర్ పట్టణ కమి టీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్నె వెంకట మల్లయ్య పందిళ్ళ కళ్యాణి, పల్లెల లలిత, దూసరి నాగరాజు, బ్లెస్సింగ్‌టన్, అంజమ్మ ,చీర రజిత, బూడిది జ్యోతి గాడి శివ లింగాల సుగుణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యం

పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



కాంగ్రెస్‌తోనే సుపరిపాలన సాధ్యం అని పేదల జీవి తాల్లో వెలుగులు నిండుతాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ను భారీ మెజార్టీతో ఆదరించాలని పీఏసీఎస్ చైర్మన్ పన్నాల ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పసర గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆదేశానుసారం ఇం టింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇం టింటికి తిరుగుతూ ఆరు గ్యారెంటీ లపై ప్రచారం నిర్వ హిస్తూ ప్రతి ఇంటికి గ్యారెంటీ కార్డు అందించారు. అనం తరం ఎల్లారెడ్డిమాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించామన్నారు . ఆరు గ్యారంటీ పథకాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అమలు చేస్తామని అన్నారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పేదల కోసం సంక్షేమ పథకాలు ఇచ్చా రా లేక పార్టీ కోసం ఇచ్చారో అర్థం కాకుండా ఉన్నదని అన్నారు. నియంత పాలనను అంతమొందించి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల యాదగిరి రెడ్డి, వార్డ్ మెంబర్ చెరుకుల సురేష్ ,సామ సమ్మిరెడ్డి, పగడాల మల్లారెడ్డి, మందడి ఉత్తరయ్య, పన్నాల స మ్మిరెడ్డి, యాస సత్తిరెడ్డి కొల్లు శ్రీనివాసరెడ్డి, కందాల సమ్మిరెడ్డి గవ్వ సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి అడుగుతున్న ఆదరించండి

రాష్ట్రాలలో ఒకటిగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 60 ఏళ్ళు పరిపాలించిన ప్రభుత్వాలు ఏనాడు రైతుల గురించి ఆలోచించలేదని రైతులకు పంట పెట్టుబడి సాయం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న ఏకైక నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. వైద్య రంగంలో గణనీయమైన అభివద్ధి జరగాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, గ్రామాలలో సబ్ హెల్త్ సెంటర్లను ఏర్పాటుచేసి ఆరోగ్య తెలంగాణగా ఈరోజు తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచారన్నారు.ఏ ఒక్క నాయకుడు రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వాలని ఆలోచించలేదని సమైక్య పాలనలో దశల వారీగా విద్యుత్తు ఉన్న పరిస్థితులను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు .నీళ్లు,నిధులు నియామకాల కోసం సాధించిన తెలంగాణలో గడిచిన పదేళ్లలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని మళ్ళీ బిఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెరుగుపడుతున్న ప్రజల జీవన ప్రమాణాలు మరింత అభివద్ధి చెందుతాయన్నారు. మత కల్లోలాలతో నిత్యం కర్ఫ్యూల మధ్యల ఉండే హైదరాబాద్ ఈరోజు ఐటీ రంగంలో పారిశ్రామిక రంగంలో ముందు వసరుసలో ఉందన్నారు. ధరణి తీసుకువచ్చి రైతు భూముల సమస్యలను పరిష్కరించడానికి ఒక గొప్ప నిర్ణయాన్ని తీసుకొని రాష్ట్రంలో ఉన్న 85% మంది రైతుల భూ సమస్యలను పరిష్కరించామని విడతల వారీగా రుణమాఫీ బ్యాంకు ఖాతాలలో జమవుతున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి ఎన్నికల కమిషన్ కు రైతుబంధు ఆపాలని నివేదిక ఇచ్చారని తెలిపారు. ఎన్నికలు గడిచిన వెంటనే రెండు లక్షల లోపు ఉన్న ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ జరుగుతుం దన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో చతికి లబడిన ఎన్నో పాఠశాలలకు పునర్జీవనం పోసి ప్రైవేట్ కార్పొరేట్ పాఠ శాలలకు దీటుగా పేద విద్యార్థులకు విద్యను అందించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో కావలసినన్ని అంతర్గత రోడ్లు, బీటీ రోడ్లు,వ్యవసాయ అవసరాలకు చెక్ డ్యాముల నిర్మా ణాలు, వాగులపై వంతెనలు ఎన్నో అభివద్ధి పనులు చేశామన్నారు. ఎన్నికల బరిలో ఫ్యూడల్ మనస్తత్వం కలిగిన నాయకులు వస్తున్నారని మనిషిని మనిషిగా చూడని నాయకులు ప్రజాస్వా మ్యంలో అ ధికారమిస్తే సేవ చేస్తానడం హాస్యస్పదంగా ఉంద న్నారు. ప్రజలు మరొక్కమారు అధికారమిస్తే మేనిఫెస్టోలో పొందు పరిచిన ప్రతి ఒక్కటీ తప్పకుండా అమలు చేస్తుందన్నారు. చేయా ల్సిన అభివృద్ధి ఇంకా ఉందని సాధించిన ప్రగతి అభివద్ధి కొనసా గాలంటే మరొక్క అవకాశం కల్పించాలని ప్రజలు ఒక్కసారి ఆలోచించి అభివృద్ధి చేసిన నాయకులకు పట్టం కట్టండని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపిపి సుజాత సంజీవరెడ్డి, జెడ్పిటిసి సదయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తిరుపతి రావు, చిట్యాల మార్కెట్ కమిటీ ఛైర్మన్ రమేష్, వైస్ ఎంపిపి రాజేశ్వర్ రావు, పిఏసీఎస్ చైర్మన్ నరసింగారావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసి లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల పరిధి పెద్దంపేట గ్రామంలో బుధ వారం సీఆర్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఇంటింటా తనిఖీలు చేప ట్టారు. అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులతో కలిసి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. రానున్న ఎలక్షన్లలో మావోయిస్టులు సంచరించే అవకాశం ఉన్నందున గ్రా మంలో ప్రతి ఒక్కరు వారి ఇంట్లోకి కొత్త వ్యక్తులు గాని అనుమా నాస్పద వ్యక్తులు గాని వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేయరాదని సూచించారు. నిషేధిత పదార్థాలైన గుట్కా గుడుంబా విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు చేపడతామని తెలిపారు. యువత చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. గ్రా మంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూ చించారు. అలాగే కాళేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధి మద్దులపల్లి గ్రామంలో ఎస్సై లక్ష్మణరావు ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో పోలీసులు, యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్‌నే గెలిపించాలి : చల్లా



నవతెలంగాణ-పరకాల

రాష్ట్రాన్ని సాధించుకున్న అభివృద్ధి చేస్తున్న బీఆర్ఎస్ పార్టీనే మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేలా ప్రజలు పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన చల్ల దంపతులు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారని అదేవిధంగా మూడోసారి బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు అధికారాన్ని ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. రాబోవు రోజుల్లో బీఆర్ఎస్ పార్టీచే నిరుద్యోగ యువతకు, ఉపాధి కార్మికులకు, రైతులకు, మహిళల అభివృద్ధి ఫలాలు అందిస్తామన్నారు. టిఆర్ఎ స్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఈ ఎన్నికల్లో మరొకసారి మీ చెల్లా ధర్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలింగ్ సక్రమ నిర్వహణకు చర్యలు

- జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

జిల్లాలో శాసనసభ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకొంటున్నామని జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య వివరించారు. బుధవారం ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్‌వ్యాస్ తెలంగాణ రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట రిటర్నింగ్ అధికారులు షేక్ రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీవాఖాడే, జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవీఎం యంత్రాల కమిషనింగ్, ఇంటినుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో సర్వీస్ ఓటర్లతో కలిపి 7,56,608 ఓటర్లలో ఇప్పటి వరకు 90 శాతం ఓటర్లకు ఓటర్ సమాచార స్లిప్పులు పంపిణీ చేశామని, మిగిలిన ఓటర్లకు త్వరితగతిన ఓటరు సమాచార స్లిప్పులు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 94 వేల 588 ఓటరు గుర్తింపు కార్డులు ముద్రించగా ఇప్పటివరకు 81,151 ఓటరు గుర్తింపు (ఎపిక్) కార్డులు పంపిణీ చేశామన్నారు.

మిగిలినవి వేగంగా పంపిణీ పూర్తి చేసేందుకు అదనపు బూత్ స్థాయి అధికారుల బృందాలను ఏర్పాటు చేసి నవంబర్ 25లోగా పంపిణీ చేస్తామన్నారు. వరంగల్ జిల్లాలోని 3 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ర్యాండమైజేషన్ పూర్తిచేశామని, ఈవీఎం యంత్రాల కమిషనింగ్ ప్రక్రియ త్వరగా పూర్తి చేస్తామని అన్నారు.

వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇంటి నుంచి ఓటు సేకరణ ప్రక్రియ ప్రారంభమైందని, మూడురోజుల్లో ఈ ప్రక్రియ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, పకడ్బందీగా పోలింగ్ నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నామన్నారు. పోలింగ్‌నాడు విధులు నిర్వహించే సిబ్బందికి ఓటుహక్కు కల్పించేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి శిక్షణ అందిస్తున్నామని, పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని అన్నారు.వరంగల్ జిల్లా పరిధిలో ఎన్నికల ప్రచార నిమిత్తం రాజకీయ నాయకులు నిర్వహించే సమావేశాలకు అనుమతులు మంజూరు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తన నియమాలు ఉల్లంఘనలపై నిబంధనల ప్రకారం కట్టుదిట్టంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసు కుంటున్నామని కలెక్టర్ తెలిపారు.

వరంగల్‌లోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి నడిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్‌సెంటర్లను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో వరంగల్ ఆర్డిఓ వాసు చంద్ర జిల్లా ఎన్నికల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థులు నగదు, రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

- ఎన్నికల వ్యయ పరిరిశీలకులు అమిత్ ప్రతాప్‌సింగ్



నవతెలంగాణ-వరంగల్

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం ఎన్నికల వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్ వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, నర్సంపేట నియోజక వర్గాల ఆర్ఓ కార్యాలయాలను సందర్శించి పోటీలో ఉన్న అభ్యర్థుల రెండవవిడత వ్యయ పరిశీలన చేశారు. ఈ సందర్భంగా మూడు నియోజకవర్గాల ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీల అభ్యర్థులకు సంబంధించిన నగదు పుస్తకాలను, బ్యాంక్ రిజిస్టర్లను, అన్నిరకాల అకౌంట్స్‌లను తనిఖీ చేశారు. జిల్లాలో ఎన్నికలసమర్థ నిర్వహణ నిమిత్తం ఎంసీసీ ఉల్లంఘన అరికట్టుటకు నియమించిన ఎంసీసీ ఫ్లయింగ్‌స్క్వాడ్స్, ఎస్ఎస్‌టి, వీఎస్టీ టీముల వారిగా షాడో అబ్జర్వర్ రిజిష్టరు నమోదు చేయడం జరుగుతుందని, పొలిటికల్ పార్టీలు ఈ విషయాన్ని గమనించి ఖచ్చితత్వంతో కూడిన ఖర్చుల నివేదికలు సమర్పించాలన్నారు. లేనిచో ఆయా పార్టీల అభ్యర్థులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. మూడవ విడత పరిశీలన ఈనెల 27న మూడు నియోజకవర్గాల్లో నిర్వహిస్తామని, అప్పటికి మూడు నియో జకవర్గాల పొలిటికల్ పార్టీలు వారి వారి ఖర్చుల నివేదికలు సమర్పించనిపక్షంలో ప్రజా ప్రతినిధి చట్టం సెక్షన్ 1951 ప్రకారం సదరు అభ్యర్థి గెలిచినప్పటికి వారిపై చర్యలు తీసుకొని అనర్హుడిగా ప్రకటించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఓ షేక్ రిజవాన్ బాషా, జిల్లా ఎన్ని కల వ్యయ నోడల్ అధికారి సంజీవరెడ్డి, మూడు నియోజక వర్గ సహాయ ఎన్నికల వ్యయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
హనుమకొండ
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

హోం ఓటింగ్ విధానాన్ని పరిశీలించిన ఆర్ఓ

నవతెలంగాణ-హన్మకొండ



తెలంగాణ రాష్ట్ర సాధన ఎన్నికలలో భాగంగా బుధవారం హనుమకొండలో హోమ్ ఓటింగ్ విధానాన్ని అర్డిఓ రిటర్నింగ్ అధికారి ఎల్.రమేష్ పరిశీలించారు హనుమకొండలోని, రూట్ నంబర్ 1లో లయోలా స్కూల్ దగ్గరలోని వినాయక నగర్ లో ఉన్న 80ఏళ్ల పైబడిన వృద్ధులు, అంగవైకల్యం కలిగిన వారు హోమ్ ఓటింగ్ ఉపయోగిస్తున్న సందర్భంలో వారిని అధికారులతో తనిఖీ చేశారు. ఇంట్లో నుండి బయటకురాని వారు, పూర్తిగా అంగవైకల్యం కలిగినవారు, 80 ఏళ్లుదాటిన వృద్ధులు, అంగవైకల్యం కలిగిన వారు ఇంకా ఎవరైనా ఉన్నారా ? అని పోలింగ్ ఏజెంట్లను, బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. హోమ్ ఓటింగ్ పద్ధతిలో ఇంటి వద్దనే ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఎన్నుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ జసెఫ్, రూట్ అధికారి దీపక్, బీఎల్ఓ, పోలింగ్ ఏజెంట్లు పాల్గొన్నారు.

పింగిలి కళాశాలలో పీజీ సీట్లకు స్పాట్ అడ్మిషన్స్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వడ్డేపల్లిలోని పింగిలి ప్రభుత్వ డిగ్రీ, పీజీ (స్వయం ప్రతిపత్తి) కళాశాలలో పీజీ కోర్సులు ఎంఏ తెలుగు, ఇంగ్లీష్, హిస్టరీ, ఎం.కామ్, ఎంఎస్సీ బాటని, జువాలజీ, మైక్రో బయాలజీ కోర్సుల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఈనెల 24న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి బుధవారం తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు జరిగే స్పాట్‌కు దరఖాస్తు దారులు సిపిజిఈటి -2023 అర్హత సాధించి ఉండాలని, లేదా అర్హత సాధించని విద్యార్థినులు డిగ్రీ (సబ్జెక్టులో) 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండవలెను అని అన్నారు. నిబంధనల ప్రకారం స్పాట్ అడ్మిషన్స్ పొందిన అభ్యర్థి కోర్సు ఫీజు మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుందన్నారు. అడ్మిషన్ పొందే అభ్యర్థులు నిర్ణీత కోర్సు ఫీజు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు అభివద్ధి చేసిన బిఆర్ఎస్ కే పట్టం కట్టండి.

మహిళను కాపాడిన 'నవతెలంగాణ' విలేఖరి

- కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు
- అభినందించిన హసన్‌పర్తి సీఐ తుమ్మగోపి





నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రం హసన్‌పర్తి పెద్దచెరువు కట్టపై ఓ మహిళా ఆత్మహత్యా యత్నానికి పాల్పడుతున్నట్లు స్థానికుల సమాచారంతో స్పందించిన 'నవతెలంగాణ' దినపత్రిక హసన్‌పర్తి సీనియర్ విలేఖరి కందుకూరి సంజీవ్ ఆ మహిళను కాపాడి పోలీసులకు అప్పగించిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆ మహిళను కాపాడుటలో అప్రమత్తంగా వ్యవహరించిన 'నవతెలంగాణ' విలేఖరి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్‌తో పాటు హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్, బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రత్నాకర్‌ను స్థానిక ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అభినందించారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ నయీంనగర్‌కు చెందిన ఓ మహిళ కొటాక్‌కంపెనీలో ఉద్యోగిని. ఆమెకు రెండు సంవత్సరాల కూతురు. కుటుంబ పోషణ కోసం హనుమకొండ చౌరస్తాలోని కొటాక్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. హనుమకొండ చౌరస్తా నుంచి తనను నయీంనగర్ బ్రాంచ్‌కు బదిలీ చేస్తే తన రెండు సంవత్సరాల కూతురును పాఠశాలకు పంపి చదివించుకునేందుకు వీలుగా ఉంటుందని కంపెనీ ఉన్నత ఉద్యోగిని వేడుకుంది. దీంతో ఆ ఉన్నతోద్యోగి ఆమెకు సహకరించకపోగా ఆమెను కార్యాలయం విభాగం నుంచి డోర్ టూర్ తిరిగే సేల్స్ విభాగానికి బదిలీ చేశారు. దీంతో ఆమె మనస్తాపం చెంది తప్పని పరిస్థితిలో ఉద్యోగం చేస్తోంది. సేల్స్ విభాగంలో పనిఒత్తిడి పెరగడమే కాకుండా తన రెండు సంవత్సరాల కూతురును బడికిపంపలేని పరిస్థితి నెలకొంది. దీంతో బుధవారం తెల్లవారుఝామున తన కంపెనీ ఉన్నతోద్యోగి మొబైల్‌కి తన చావుకు నీవే కారణమని మెసేజ్ చేసి ఇంటి నుంచి నడుచుకుంటూ హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపైకి చేరుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ ఒకరు 'నవతెలంగాణ' విలేఖరికి ఫోన్ చేసి ఓ మహిళా చెరువు కట్టపై ఏడ్చుకుంటూ అనుమానాస్పద స్థితిలో కనిపిస్తుందని సమాచారం అందించాడు.

వెంటనే అప్రమత్తమైన 'నవతెలంగాణ' విలేఖరి కందుకూరి సంజీవ్ కట్టపై చెరువులో దూకేందుకు సిద్ధ పడ్డ మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపికి సమాచారం అందజేశారు. వెంటనే అప్రమత్తమైన ఇన్‌స్పెక్టర్ హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్‌ను పురమాయించి బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రత్నాకర్‌ను ఘటన స్థలానికి పంపించి ఆమెను అదుపులోకి తీసుకొని కౌన్సిలింగ్ ఇచ్చి భర్తకు అప్పగించారు. మహిళను కాపాడడంలో సహకరించిన హసన్‌పర్తి వాకర్స్‌అసోసియేషన్ సభ్యుడితో పాటు హసన్‌పర్తి 'నవతెలంగాణ' విలేఖరి కందుకూరి సంజీవ్, హెడ్ కానిస్టేబుల్ మల్లికార్జున్, బ్లూకోల్ట్ కానిస్టేబుల్ రత్నాకర్‌ను అభినందించారు. సమస్యలకు భయపడి ఆత్మహత్యలకు పాల్పడి తమ విలువైన ప్రాణాలను కోల్పోవద్దని, సమస్యలను అధిగమించి జీవితంలో పైకి వచ్చిన వారు ఎందరో ఉన్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. సమస్యలకు భయపడి ఆత్మహత్యలకు పాల్పడితే సమాజంలో ఎవరు మిగిలి ఉండరని, సమాజం స్మశానంగా మారుతుందని ఇప్పటికైనా ఆత్మహత్యాత్నాలకు పాల్పడేవారు తమ ముందున్న సమస్యలను చిన్నవిగా భావించి ధైర్యంగా ముందుకు సాగాలని హితవపలికారు.

శాసనసభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు : కలెక్టర్



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లాలో శాసనసభ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. రాష్ట్ర శాసన సభ ఎన్నికల నిర్వహణ సన్నద్ధతపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి బుధవారం న్యూఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ కోసం చేపట్టిన చర్యల గురించి ఆయా జిల్లాల వారీగా కలెక్టర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ, ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, బ్యాలెట్ పత్రాల ముద్రణ, ఈవిఎం యంత్రాల కమిషనింగ్, ఇంటి నుంచి ఓటు సేకరణ, పోలింగ్ సిబ్బంది శిక్షణ, రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ఏర్పాటు, తదితర అంశాలపై సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ జిల్లా కలెక్టర్‌లకు పలు సూచనలు చేసారు.

ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరంగల్ వెస్ట్‌లో ఓటింగ్ శాతం పెంచడానికి జిల్లాయంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని అన్నారు. కొత్త ఓటర్లకు గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ వేగవంతం చేశామని, ఓటింగ్ వివరాలతో కూడిన స్లిప్పులను సైతం పంపిణీ చేసాం అని అన్నారు. ఇప్పటికే పరకాల నియోజకవర్గాల పరిధిలో 84 శాతం వరంగల్ వెస్ట్‌లో 61శాతం ఓటర్ల స్లిప్ ల పంపిణీ పూర్తిచేశామని సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ దృష్టికి తెచ్చారు. పోలింగ్ నిర్వహణ కోసం ఈవీఎం బ్యాలెట్, పోస్టల్ బ్యాలెట్, టెండర్ బ్యాలెట్ పేపర్ల ముద్రణ పూర్తయ్యిందని, కమిషనింగ్ ప్రక్రియ నిర్వహించేందుకు వీలుగా ఈసీఐఎల్ ఇంజినీర్ల బందాలు జిల్లాకు చేరుకున్నారని తెలిపారు. 80ఏళ్ళు పైబడిన వృద్ధులు, 40 శాతానికి పైగా వైకల్యం కలిగిన దివ్యంగులకు ఓట్ ఫ్రమ్ హెూమ్ సౌకర్యాన్ని వినియోగించుకునేందుకు అర్హులుగా గుర్తించామని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి వారి ఓటును స్వీకరించేందుకు వీలుగా ప్రత్యేక పోలింగ్ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు.

జిల్లాలోవీరు మొత్తం 655 మంది ఉండగా నిన్నటి వరకు 389 మంది వోటింగ్ లో పాల్గొన్నారు అని అన్నారు.ఈ నెల 23, 24, 25 తేదీలలో ఈ బృందాలు ఓట్ ఫ్రమ్ హెూమ్ ప్రక్రియ చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని, ఈ.సీ నిబంధనలకు అనుగుణంగా పూర్తి గోప్యత పాటిస్తూ ఓటు సేకరణ జరిపేలా గట్టి చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఇప్పటికే రెండు విడతలుగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేసి పోలింగ్ విధుల పై పూర్తి అవగాహన కల్పించామన్నారు.

శిక్షణ కేంద్రాల వద్దే ఫెసిలిటేషన్ సెంటర్ లను నెలకొల్పి పోలింగ్ విధు ల్లో నియమించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ సదుపా యాన్ని వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. పోలీసులు సహా ఇతర ఎన్నికల విధుల్లో ని యమించబడిన సిబ్బంది కోసం రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేలా ఏర్పాట్లు చేశామన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు సంబంధించిన అంశాలను ఈసీ దృష్టికి తెచ్చేందుకు వీలుగా అందుబాటులోకి తెచ్చిన సీ-విజిల్ యాప్ గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాల్సిందిగా ప్రజలకు అవగాహన కల్పించామని అన్నారు. జిల్లా స్థాయి లోనూ కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేసి ఫిర్యాదులను పరిష్కరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సువిధ పోర్టల్ ద్వారా ఎన్నికల ప్రచార సభలు, సమావేశాలు తదితర వాటి కోసం వచ్చే దరఖాస్తులను వెంట వెంటనే పరిశీలిస్తూ గడువులోపు అనుమతులు జారీ చేస్తున్నామని అన్నారు.

పోలింగ్ నిర్వాహణ కోసం రిసీవింగ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను నెలకొల్పి పక్కాగా ఏర్పాట్లు చేశామని, జిల్లాకు కేటాయించబడిన జనరల్ అబ్జర్వర్లు ఇప్పటికే ఈ కేంద్రాలను సందర్శించి సంతప్తి వ్యక్తం చేశారని అన్నారు. కాగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అంకితభావంతో కషి చేయాలని ఈ సందర్భంగా ఈసీఐ సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ ధర్మేంద్ర శర్మ తెలిపారు.

ఈ వీసీలో డీసీపీ బారి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, సిపివో సత్యనారాయణ రెడ్డి, డిసివో నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకుందాం

- మూడవసారి ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేష్





నవతెలంగాణ-కాజీపేట

రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో కొట్లాడి సాధించుకున్న తెలంగాణను కాపాడుకుందామని, కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే ఢిల్లీ నాయకులదే పెత్తనం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గ పరిధిలోని కాజీపేట మండలం 44, 45 కడిపికొండ, అయోధ్యపురం, రాంపేట, కుమ్మరిగూడెం ఇందిరమ్మ కాలనీ, భట్టుపల్లి, కొత్తపల్లి, అమ్మవారిపేటలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం అరూరి రమేష్ మాట్లాడుతూ ఢిల్లీ గద్దల నుండి తెలంగాణను కాపాడుకుందామని, ప్రజలను ఆగంచేసి అరిగోసపెట్టె పార్టీలు మనకు వద్దన్నారు. భద్రతనిస్తూ భరోసా కల్పించే బిఆర్ఎస్సే ముద్దని కారు గుర్తుకు ఓటువేసి తమను గెలిపించాలన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో గ్రేటర్ వరంగల్లో విలీనమైన నూతన గ్రామాలను అన్నివిధాల అభివృద్ధి చేయడానికి ప్రత్యేక నిధులు కేటాయించి, మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కొరకు అరూరి గట్టు మల్లు ఫౌండేషన్ ద్వారా కోచింగ్‌లు అందించడం జరిగిందన్నారు. మూడోసారి తమను ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తానని, కాంగ్రెస్, బీజేపీలు చెప్పే మోసపూరిత మాటలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లక్ష ఓట్ల మెజారిటీతో అరూరి గెలుపు పక్కా

హనుమకొండ చౌరస్తా : 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామంలో అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆటికం రవీందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఓటు అభ్యర్థించిన కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భీమారంలో ప్రతివాడలో ప్రజలు అరూరి రమేష్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నారన్నారు. ముచ్చటగా మూడోసారి లక్ష పైచిలుకు ఓట్ల మెజారిటీతో అరూరి రమేష్ ఎమ్మెల్యేగా గెలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : వనమాల కనపర్తి లో వర్ధన్నపేట నియోజకవర్గ బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి ఎమ్మెల్యే అరూరి రమేష్ గెలుపుకై గడప గడప తిరుగుచు కారుగుర్తుకే మన ఓటు అంటూ నినాదాలు చేశారు. గ్రామంలో వాడవాడలో అరూరి గెలుపుకై జోరుగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో వనమాల కనపర్తి గ్రామ శాఖ అధ్యక్షులు నోముల ఆగయ్య, గ్రామ సర్పంచ్ పోలేపాక స్వర్ణ రవి, ఎంపీటీసీ మెరుగు రాజేందర్, గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్142 బూత్ కన్వీనర్ రిపిక రమేష్, గ్రామశాఖ ప్రధానకార్యదర్శి రిపిక రాజ్ కుమార్, 141 బూత్ కన్వీనర్ ముత్యనేను రాజు, రైతు సమన్వయకర్త మోడల్ కష్ణమూర్తి, రైతు అధ్యక్షుడు వేముల రవి, ఎస్సీ సెల్ అధ్యక్షులు రిపిక రాజు, సీనియర్ నాయకులు రిపిక కొమురయ్య, సింగారం మాణిక్యం, కార్యకర్తలు ప్రచారం చేశారు.

c m y k

అభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లిని గెలిపించాలి

- మంత్రి ఎర్రబెల్లి సతీమణి ఉషాదేవి



నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తి నియోజకవర్గాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదేవి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని పాలకుర్తి, గూడూరు, బమ్మెర, లక్ష్మీనారాయణపురం గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఓటర్లను బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరితమైన హామీలతో ప్రజల మధ్యకు వస్తుందని, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి మదర్, పాలకుర్తి సర్పంచ్ వీరమనేని యాకాంతరావులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
5
గురువారం | నవంబర్ 23, 2023 | www.navatelangana.com

అవినీతికి పాల్పడే కాంగ్రెస్ కావాలా..? వెలుగులు నింపిన బీఆర్ఎస్ కావాలా..?

- బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి



నవతెలంగాణ-నర్మెట్ట

అవినీతికి పాల్పడే కాంగ్రెస్ కావాలా..? తొమ్మిదిన్నరేండ్లలోనే అనేక పథకాలతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన బీఆర్ఎస్ కావాలా..? మీరే ఆలోచించుకోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని నర్మెట్ట, గుంటూరుపల్లి గ్రామాల్లో, ఎమ్మెల్యే రాజయ్య, జనగామ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇంటింటి ప్రచారం, పాదయాత్ర చేపడుతూ ఇంటింటికెళ్లి ఓట్లు అభ్యర్థించారు. గ్రామాల్లో, కాలనీ తదితర సంఘాల నేతలతో సమావేశమై మద్దతును కూడ గట్టుకుంటున్నారు. పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి తెలంగాణ రాకముందే మంచి మంచి అవకాశాలు ఇచ్చి గౌరవించిందన్నారు. ఆ తరువాత ఆయన సొంతలాభం కోసం, వ్యాపారాలను చక్కదిద్దుకునేందుకు పార్టీలు మారాడని ఆరోపించారు. మొదట టీఆర్ఎస్, తరువాత వైఎస్సీ, బీజేపీ,ఇప్పుడుకాంగ్రెస్ ఇలా ఊసరవెల్లిలా పార్టీలు మారుతూనే ఉన్నాడని ఎద్దేవా చేశారు. ఇక కొమ్మూరి నాది లోకల్ కాదంటున్నాడని, ఆయనది చేర్యాల అయితే, నాది తరిగొప్పుల పక్కన ఉన్న సోడషపల్లి జనగామ జిల్లా అన్నారు. ఇద్దరిదీ ఒకే ప్రాంతమైనప్పుడు ఆయన నన్ను స్థానికుడు కాదని ఎలా అంటాడని ప్రశ్నించారు. కొమ్మూరి అభివృద్ధిలో పోటీ పడాలే తప్ప నీతిమాలిన రాజకీయం చేయొద్దని హితవు చెప్పారు. ఘట్‌కేసర్ వద్ద 300 బెడ్లతో నేను నీలిమా హాస్పిటల్ ఏర్పాటు చేశానని, ఎవరికైనా ఏమైనా కావాలంటే రేషన్ కార్డు తీసు కెళ్తే అక్కడ సేవలన్నీ ఉచితంగా చేస్తారని తెలిపారు.

బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట : మండలంలోని గోపాల్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి గెలుపు కోసం మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు ఇంటింటా ప్రచారం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వివరించి బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రజలకు వివరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మధుప్రసాద్,అధ్యక్షులు గుర్రపు రమేష్,నరసింహులు, పరశురాములు, సుభాష్, అరుణ్ కుమార్, ఐలయ్య, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

దళితవాడలో బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ-జఫర్‌గడ్

రఘునాథపెల్లి గ్రామం దళిత వాడలో ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు ఎడ్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ దళితవాడలో గడపగడపకు తిరిగి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు వెళ్లి బుధవారం పార్టీ ప్రచారాన్ని కొనసాగించారు. బీఆర్ఎస్ ప్రజలకు అందించే పథకాలను ప్రజలకు వివరిస్తూ తెలంగాణలో టీఆర్ఎస్‌ను మరచి కాంగ్రెస్ ఓటువేస్తే ఆగమైపోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కుల సంఘం అధ్యక్షులు డప్పు కళాకారుడు ఎడ్ల చంద్రయ్య, కుల పెద్దమనిషి ఎడ్ల అనిల్, సోషల్ మీడియా ఇంచార్జ్ చింతల శంకర్, ఎడ్ల సుమన్, తాటికాయల నరేష్, ఎడ్ల మొండయ్య, ఎడ్ల రాములు, ఎడ్ల సమ్మయ్య, ఎడ్ల రమేష్, ఆలియా, ఎడ్ల రాజు, ఎడ్ల ఎల్లయ్య, నీల కంటి కుమారస్వామి, భోగం, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేదల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్‌కు ఓటేయండి

- కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా

నవతెలంగాణ-రఘునాథపల్లి

పేదల కష్టాలు దూరం కావాలం టే కాంగ్రెస్ ప్రభుత్వంరావాలని, కాంగ్రెస్‌తోనే పల్లె పల్లెలో అభివృద్ధి జరు గుతుందని, ఒకసారి అవకాశం ఇ వ్వండి మహిళల సత్తా చూపిస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిరా అన్నారు.బుధవారం మండలంలోని ఇబ్రహీంపురం ఫతేశాపురం, మల్లంపల్లి గ్రామాలలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్ పాలనలో ప్రజలు సతమతమవుతున్నారని, అవకాశం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తా అని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, సుభాష్ చంద్ర రెడ్డి, కోళ్ల రవి గౌడ్, మేకల వరలక్ష్మి నరేందర్, ఎంపీటీసీ సభ్యులు పేర్ని ఉషా రవి, భాస్కర్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఉపసర్పంచ్

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరసింగాపురం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ మాజీ ఉపసర్పంచ్ పనస రామ దాసు గౌడ్‌తో పాటు 100 మంది మహిళలు బీఆర్ఎస్ పార్టీని వీడి పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.

ప్రతీ ఒక్కరికి ఓటర్ సమాచార స్లిప్పుల పంపిణీ : కలెక్టర్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ అసెంబ్లీ సాధారణ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు నిర్వహణ ఓటర్ గుర్తింపు కార్డుల పంపిణీ, ఎన్నికల ఏర్పాట్లన్నీ పకడ్బందీగా పూర్తి చేశామని ఎన్నికల జిల్లా అధికారి, కలెక్టర్ సి హెచ్ శివలింగయ్య స్పష్టం చేశారు. బుధవారం భారత ఎన్నికల కమిషన్ ఢిల్లీ నుండి సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ నితీష్ వ్యాస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణ సజావుగా జరిగేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, నవంబర్ 27 నాటికి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని, ఇంటి నుంచి ఓటును స్వీకరించే ప్రక్రియను రెండు రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారు. జిల్లాలో ఓటర్లకు ఓటర్ సమాచార హక్కులను పంపిణీ చేస్తున్నామని జిల్లాల్లో బ్యాలెట్‌కి యూనిట్ ర్యాండమైజేషన్ పూర్తి చేస్తామన్నారు. పోలింగ్ విధులు నిర్వహించే సిబ్బందికి ఓటు హక్కు కల్పించేందుకు నవంబర్ 25 నుంచి రిటర్నింగ్ అధికారికి కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో కౌంటింగ్ నిర్వహణ కోసం అవసరమైన సిబ్బందిని నియమించి వారికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని పకడ్బందీగా కౌంటింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ఎన్నికల అధికారిని, అదనపు కలెక్టర్ సువాసిని, సిపిఓ ఇస్మాయిల్, ఎన్ఐసిజిడి రాంప్రసాద్, ఏవో రవీందర్, ఎన్నికల తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హోం పోలింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి : ఆర్వో రోహిత్ సింగ్

పాలకుర్తి : 80 సంవత్సరాలు దాటిన వయోవృద్ధులతోపాటు దివ్యాంగులకు ఇంటివద్దే ఓటు హక్కు కల్పించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం హోం పోలింగ్ సౌకర్యాన్ని కల్పించిందని, ఇంటి వద్ద ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరూ హోం పోలింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాలకుర్తి నియోజకవర్గం ఆర్వో, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ సూచించారు. బుధవారం పాలకుర్తి ఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రోహిత్ సింగ్ మాట్లాడుతూ హోం పోలింగ్ కోసం దరఖాస్తులు చేసుకున్న ఓటర్లు ఓటు హక్కును తిరస్కరిస్తే పోలింగ్ కేంద్రాల్లో వారికి ఓటు వేసే అవకాశం లేదని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 534 మంది వయోవృద్ధులు, దివ్యాంగులు హోం పోలింగ్ కోసం దరఖాస్తులు చేసుకున్నారని, వారికి ఓటు హక్కు కోసం ఈ నెల 25 వరకు ఇంటివద్దే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. పోలింగ్ కోసం నియోజకవర్గంలో 8 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే 700 మంది సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించామని స్ట్రాంగ్ రూముల వద్ద తమ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. పోస్టల్‌బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకునే ఎన్నికల సిబ్బందికి ఈనెల 26 వరకు పాలకుర్తి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో అవకాశం కల్పించామని తెలిపారు.

కార్మికులకు అండగా కేసీఆర్ పాలన

- బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తెలంగాణ రాష్ట్రంలో కార్మికులకు అండగా నిలిచిన ఏకైక రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని, ఆశీర్వదించి అవకాశమిచ్చి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే భవన కార్మికుల రాష్ట్రస్థాయి ప్రతినిధిగా నేనుంటానని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో భవన నిర్మాణ సంఘాల ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ గతంలో స్వర్గీయ నర్సింహారెడ్డి, సీఎం కేసీఆర్‌ను ఒప్పించి కార్మికుల పక్షాన నిలిచి శ్రమించిన సంగతి గుర్తు చేసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ ప్రభుత్వం కార్మికులను కాపాడుకున్నదన్నారు. భవన నిర్మాణ కార్మికుల మేలు కోసం, సీఎంతో చర్చిస్తానని హామీ ఇచ్చారు. ప్రతీ గ్రామాన బీఆర్ఎస్ పార్టీకి ప్రచారం చేసి గెలిపిస్తే భవిష్యత్తులో కాబోయే సర్పంచులు, ఎంపిటిసిలు మీరే అవుతారని అన్నారు. రాజకీయ జన్మనిచ్చిన నియోజక వర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు తనను గెలిపిస్తే అందుబాటులో ఉండి, సేవ చేసుకుంటానని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల అయిలన్న, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యులు మారుజోడు రాంబాబు, జిల్లా సీనియర్ నాయకులు బెలిదె వెంకన్న, చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలీ, రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సంపత్, జిల్లా అధ్యక్షులు యాదగిరి, ఆదాం, క్రిష్ణ, భవన కార్మిక సంఘం నాయకులు, భవన నిర్మాణ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజుల మద్దతు...

నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి గెలుపుకు ముదిరాజుల మద్దతు ప్రకటిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు నీల గట్టయ్య తెలిపారు. మండలంలోని రాఘవాపూర్, మీదికొండ, కొత్తపల్లి గ్రామాల్లో జిల్లా మత్స్య శాఖ డైరక్టర్ బూర్ల శంకర్, ప్రమోటర్ నీల రాజు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.కేసీఆర్‌పాలనలో అన్నివర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. కారు గుర్తుకు ఓటేసి, మూడోసారి ముచ్చటగా కేసీఆర్‌ను అక్కడ, నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని ఇక్కడ అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కృష్ణమూర్తి, వెంకటయ్య, హనుమంతు,గొనెల ఉపేందర్, పెసరు సారయ్య,పొన్నం నాగరాజు,నీల వెంకటాద్రి, మునిగెల కుమారస్వామి, గొనెల సాంబరాజు, దారం రాజు, నీల సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

శంకర్ నాయక్‌ను మూడో సారి గెలిపించాలి

- దళిత సంఘాల నేతలు పిలుపు

నవతెలంగాణ-గూడూరు

ఎమ్మెల్యే శంకర్ నాయక్‌ను అత్యధిక మెజార్టీతో మూడోసారి గెలిపించాలని దళిత సంఘాల నేతలు పిలుపు నిచ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన దళిత ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ దళిత బంధు సంక్షేమ పథకం ద్వారా దళితుల బాగు కోసం బీఆర్ఎస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. దళితులను మోసం చేసే పార్టీలను నమ్మవద్దని దళిత సమాజానికి పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొండ్రఎల్లయ్య మాదిగ, మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యదర్శి దర్శనం రామకృష్ణ, సోమారపు వీరస్వామి, ఏబీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇనుగుర్తి సుధాకర్, ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు పొన్నాల యుగేందర్, గంగుల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, వెంకటేష్, మందుల రఘు, బోడ ఎల్లయ్య, చీదురుహరీష్, గుగ్గిళ్ళ నరసింహ, బోడ సూరయ్య, జేరుపోతుల సాంబయ్య, మందుల ప్రవీణ్, పోలేపాక వెంకటరామనరసయ్య, సునీల్ పాల్గొన్నారు.

మంత్రి హరీష్ రావు పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఈ నెల 25న ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు విచ్చేస్తున్న సందర్భంగా హెలీ ప్యాడ్ స్థలాన్ని బుధవారం గూడూరు మండల ముఖ్య నాయకులు పరిశీలించారు. ఈ పరిశీలనలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాసీం, బీఆర్ఎస్ పార్టీ గూడూరు మండలాధ్యక్షులు వేం వెంకట కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, రాధ నర్సింహాలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : JANGAON
I.A.No.273 OF 2022
IN
O.S.No.243 OF 2022

Between:-
Dabbati Kamalamma & Others ...Petitioners/Plaintiffs
AND
Kadaru Sujatha &Others ...Respondents/ Defendants

To,
1.Kadaru@ Nomula Sushma W/o Praveen Kumar, Aged: 42 Years, Occu: Household, R/o.H.No.12-6-2/264, Vivek Nagar, Kukatpally, Hyderabad (Def.No.4).
2.Kadaru Narsinga Rao S/o.Late. Sai Reddy, Aged: 65 years, Occu: Pvt Employee, R/o.Pasaramadla Village, Jangaon Mandal,Jangaon Dist, presently residing at Door No.5-129, Krishna Nagar Colony, Mallapur,ZTS to NFCRoad,GHMC Kapra, Medchal-Malkajgiri District (Def.No.6)
3.Valsa Sunitha W/o.Late.Raman adham, Aged: 51 years, Occu: Household, R/o.H.No.14-128/3, Hasanparthy Village and Mandal, Hanamkonda District (Def.No.8)

NOTICE

Please take notice that the above named petitioners/plaintiffs filed suit vide O.S.No.243/2022 for the relief of declaration and recovery of possession and also filed a petition vide **I.A.No.273/2022** for grant of ad-interim injunction order against you and others on the file of Principal Junior Civil Judge Court at Jangaon. The above suit and I.A., are posted to **30-11-2023** for your appearance before the above court at 10:30 A.M., If you fails to appear either in person or through an advocate, the matter will be decided in your absence.

//BY ORDER OF COURT//
P.RAMAKRISHNA, ADVOCATE
H.No.1-2-258/9, Opp: Court, Jangaon Town,Jangaon District Pin-506167

c m y k

దుగ్గి కృష్ణ గెలుపుకు సీపీఎం విస్తృత ప్రచారం



నవతెలంగాణ-గార్ల

నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థిగా ప్రజలు భారీ మోజార్టీతో గెలిపిస్తే ప్రజలకు నమ్మిన బంటుగా ఉండి సేవలు చేస్తానని సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ అన్నారు. ఇల్లందు నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ విజయాన్ని కాంక్షిస్తూ మండల పరిధిలోని రాంపురం, ముత్తితండ, గార్ల తదితర గ్రామాల్లో బుధవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ నియోజకవర్గంలో వేలాదిమంది ఆదివాసులు పోడు వ్యవసాయం చేసుకొని జీవిస్తున్న ప్రభుత్వం నేటి వరకు హక్కు పత్రాలు ఇవ్వకపోవడంతో ఆదివాసులు పోడు రైతులకు అండగా ఉండి పోరాడిన పార్టీ సీపీఎం అభ్యర్థిగా పోటీ చేస్తున్న కృష్ణకే ఉంటున్నారు. ప్రజలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజెపి పార్టీల మోసపూరిత హామీలను నమ్మి తమ ఓటును దుర్వినియోగం చేసుకోవద్దని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాడే సీపీఎంకి తమ ఓటును వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో సీపీఎంజిల్లా, మండల కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, కందునూరి కవిత, భూక్య హరినాయక్, వి.వెంకటేశ్వర్లు, ఈశ్వర్ లింగం,శ్రీను, సర్వయ్య పాల్గొన్నారు.

పని చేసే ప్రభుత్వాన్ని ఆదరించండి...

- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మొద్దు
- పాలకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు



నవతెలంగాణ-పెద్దవంగర

గత పదేళ్లుగా ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆదరించాలని పాలకుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని చిన్నవంగర, చిట్యాల, బొమ్మకల్లు, పెద్దవంగర గ్రామాల్లో ఎర్రబెల్లి జోరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. అంతకుముందు ఆయా గ్రామాల్లో ప్రజలు ఎర్రబెల్లికి డప్పు చప్పుళ్ళు, కోలాటాలు, టపాసులు, బతుకమ్మలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్ రావు కలిసి రోడ్ షో నిర్వహించి, ప్రసంగించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దన్నారు. వాళ్లకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేనటువంటి, దేశానికే ఆదర్శంగా నిలిచిన ఎన్నో సంక్షేమ పథకాలకు కేరాఫ్ కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ నిలిచిందన్నారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దానని చెప్పారు. ఏ నాయకుడు చేయని అభివృద్ధి చేశానని, తాను చేసిన అభివృద్ధి చూసి, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, సీనియర్ నాయకులు కేతిరెడ్డి సోమనర్సింహా రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, నాయకులు శ్రీరాం సుధీర్, ప్రముఖ ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మహబూబాబాద్ జిల్లా కన్వీనర్ బానోత్ రవీందర్ నాయక్, మండల ఫోరం కన్వీనర్ ఏదునూరి శ్రీనివాస్, సర్పంచులు వెనుకదాసుల లక్ష్మీ, కేతిరెడ్డి దీపిక, రావుల శ్రీనివాస్ రెడ్డి, జలగం లక్ష్మీ, జలగం శేఖర్, పాకనాటి సోమిరెడ్డి, పసులేటి వెంకట్రామయ్య, రెడ్డబోయిన గంగాధర్ యాదవ్, విజయ్ పాల్ రెడ్డి, రాంమూర్తి, అనుదీప్, యాకన్న, శివరాత్రి సోమనర్సు తదితరులు పాల్గొన్నారు.

ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ



నవతెలంగాణ-బయ్యారం

నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని బీఆర్ఎస్ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రామచంద్రపురం, అల్లిగూడెం, కస్తూరి నగరం, కొయగూడెం, కొత్తగూడెం, జగ్గుతండా, బయ్యారం గ్రామ పంచాయతీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఏజెన్సీ ప్రాంతంలో మహిళలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లిగూడెం గ్రామపంచాయతీ నుండి 15 కుటుంబాలు, కొత్తగూడెం గ్రామపంచాయతీలో 300 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి, బయ్యారం మండల కేంద్రంలోని ఎన్నికల ప్రచార కార్యాలయం నందు మహేష్ నామలపాడు గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకులు ఊకె రామ్మూర్తి, కాంగ్రెస్ నుంచి జారే సాగర్, గౌరారం గ్రామం న్యూడెమోక్రసీ పార్టీ నుంచి బట్టు మధుకర్ బీఆర్ఎస్ పార్టీలో బానోత్ హరిప్రియ నాయక్ సమక్షంలో చేరారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా చైర్ పర్సన్ ఆంగోత్ బిందు నాయక్, ఎంపిపి చేపూరి మౌనిక, ఇల్లందు మండల జెడ్పిటిసి ఉమాదేవి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, సర్పంచులు, ఎంపీటీసీలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైలు నుండి జారీ పడి వృద్ధురాలు మృతి

నవతెలంగాణ-గార్ల

డోర్నకల్-గార్ల రైల్వే స్టేషను మధ్య దిగువ లైన్‌లో గుర్తు తెలియని రైలు నుండి జారీ పడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడుకు చెందిన మాసపు మాణిక్యం (70) అనే వృద్ధురాలు రైలు నుండి జారీ పడి మృతి చెందినట్లు డోర్నకల్ జీఆర్ పి ఎస్సై కె. శ్రీకాంత్ తెలిపారు. మృతదేహాన్ని అన్నం పౌండేషన్ వ్యవస్థాపకులు అన్నం శ్రీనివాసరావు సహకారంతో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించినట్లు చెప్పారు. వివరాలు తెలిసిన వారు రైల్వే అధికారుల నెంబర్ 8712658600ను సంప్రదించాలని కోరారు.

డబ్బు, అహంకారాన్ని ఓడించి సీపీఐ(ఎం)ను గెలిపించండి

- ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటానికి సిద్ధం
- సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలి
- సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్
- మండలంలో భారీ ర్యాలీ, ముమ్మర ప్రచారం



నవతెలంగాణ-బయ్యారం

వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం వెంపర్లాడుతూ అధికారాన్ని చేజిక్కించుకొని ధనవంతులుగా మారి అహంకారంతో బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్న వారిని ఓడించి, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడటంలో సిద్ధంగా ఉండే సీపీఐ(ఎం) పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణను ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలో సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ ప్రచారంలో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించి, ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ అభివృద్ధి కోసమే పార్టీలు మారుతున్నామని చెప్పి గెలిసిన తరువాత ప్రజలను మోసం చేసి వారి అభివృద్ధి కోసమే అధికారాన్ని ఉపయోగించుకుంటున్నారన్నారు. ఇల్లందు ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఏ మాత్రం కృషి చేయని కనకయ్య, హరిప్రియలకు ప్రజలు మరోసారి అవకాశం కల్పిస్తే ప్రజలు మరోసారి మోసానికి గురికాక తప్పదని వారన్నారు. మండలంలోని పెద్ద చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీటిని నింపుటకు ఒక డిజైన్ ఏర్పాటు చేస్తే అదే బీఆర్ఎస్ పార్టీలో ఉన్న మరో లీడర్ బయ్యారం చెరువుకు నీళ్ల రాకుండా వేరే ప్రాంతం నుండి బయటికి మార్చిన స్థితి ఇక్కడ కనపడుతుందని, ఇదేనా బయ్యారం ప్రాంతానికి చేసిన అభివృద్ధి అని అన్నారు. ప్రజా సమస్యల పోరాటంలో ముందుండి పార్టీలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులుగా, మచ్చలేని మనిషిగా ఉన్న దుగ్గి కృష్ణను సిపిఐ(ఎం) పార్టీ ఇల్లందు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలబెట్టడం జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యల పోరాటానికి, కార్మికుల, పేదల, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసే, ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడే, కష్టజీవులు పేద ప్రజలకు అండగా ఉండే సీపీఐ(ఎం) పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ బయ్యారం ఉక్కు పరిశ్రమ స్థాపన, గార్ల మండలంలో బైరటీస్, పోడు భూముల సమస్యల పరిష్కారం, రోళ్లపాడు సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం పెద్ద చెరువుకు నీరు అందించడం వంటిసమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతానని హామీ ఇచ్చారు. ప్రజలు ఆదరించి తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మండా రాజన్న, సిఐటీయు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజమౌళి, హరినాయక్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నంబూరి మధు, పిఎన్ఎం జిల్లా కన్వీనర్ నక్క సైదులు, జిల్లా కమిటీ సభ్యులు మచ్చ వెంకన్న, బుర్ర స్వామి, నరేందర్, సుమన్, పార్టీ సీనియర్ నాయకులు మెరుగు వెంకన్న, రైతు సంఘం మండల కార్యదర్శి తిరుపతిరావు, సిఐటియు మండల కార్యదర్శి వెంకన్న, కేవీపీఎస్ మండల కార్యదర్శి చంటి, నాయకులు తోట శ్రీను, అంగిరేకుల నాగేశ్వరరావు, మోహన్, రమేష్, నన్నేసాహెబ్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తండాలను గ్రామ పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే

- మంత్రి ఎర్రబెల్లి, సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌దే అని మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ అన్నారు. బుధవారం గిరిజన ఆత్మీయ సమ్మేళనంలో వారు మాట్లాడుతూ కేసీఆర్‌కు ముందు తండాల పరిస్థితి ఏంటి..? ఇపుడు పరిస్థితి ఎలా ఉందో ఆలోచన చేయాలని, ఆనాడు తాగునీళ్ల కోసం ఎంత కష్టపడ్డారో చూడాలన్నారు. ఇవాళ తాగునీటి కష్టాలు లేవని, మిషన్ భగీరథ కార్యక్రమంతో ప్రతి ఇంటికి మంచి నీళ్లు ఇస్తున్నామన్నారు. 2009లో కాంగ్రెస్ మేనిఫెస్టోలో తాండాలను గ్రామ పంచాయతీలు చేస్తామని పెట్టిందని.. మరి చేసిందా..? అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత అన్ని తాండలను గ్రామ పంచాయతీలు చేశారన్నారు. మళ్లీ కేసీఆర్ వస్తే గిరిజనబంధు ఇస్తారన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ..

ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి వల్లనే పాలకుర్తి నియోజకవర్గంలో భూముల రేట్లు అధికంగా పెరిగాయని అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గం నలువైపులా త్రాగు నీరు, సాగునీరు కొరత లేదంటే అది దయాకర్ రావు కృషి వల్లే అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు మధ్యలో వచ్చి మధ్యలోనే వెళ్లిపోతారని,వాళ్లు కూడా ఈ మధ్య జై కేసీఆర్ అనే అంటున్నారని ఆమె అన్నారు. నేనున్నా అంటూ మీ ముందుకు వచ్చి సాయం చేసే మీ దయన్నను మళ్ళీ భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గాంధీ నాయక్,రాజేష్ నాయక్, కాలు నాయక్, నెహ్రు నాయక్, సరస్వతి, బుల్లి, జాటోత్ ప్రవీణ్, నాయక్ సంతోష్ నాయక్, సురేష్ నాయక్, గిరిజనులు పాల్గొన్నారు.



నా హయాంలోనే పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి

ప్రముఖ వ్యాపారవేత్త కుందూరు రామకృష్ణారెడ్డి షష్టిపూర్తి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రెడ్డి సోదరులు కష్టసుఖాల్లో నేనెప్పుడు వారు వెన్నంటే ఉన్నానని పాలకుర్తి నియోజకవర్గంలోని 90% రెడ్డి ప్రజలు నాకు తెలిసిన వారే నేనెప్పుడూ వారితో ఆత్మీయ సంబంధాలను కలిగి ఉంటాను అని అన్నారు. చారిత్రాత్మకమైన నేపథ్యం కలిగిన పాలకుర్తి నియోజకవర్గంలోని దేవాలయాలను కాంగ్రెస్ ఎప్పుడు పట్టించుకున్నది లేదని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి తన హయాంలోనే సన్నూర్ వెంకటేశ్వర స్వామి, వలిమిడి దేవాలయం,సోమేశ్వరస్వామి టెంపుల్ ఇంకా నియోజకవర్గంలోని చాలా దేవాలయాలను అభివృద్ధి చేసుకున్నామని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే మన బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ రావాలని మన మందరం కూడా ఓటు వేసి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కుందూరు కరుణాకర్‌రెడ్డి, గూడూరు నరసింహా రెడ్డి, కే.చిత్తరంజన్ రెడ్డి, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ

- నయవంచక పాలనకు బుద్ధి చెప్పాలి
- ప్రొఫెసర్ కోదండరామ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ప్రజల ఉమ్మడి పోరాటం, ఆత్మ బలిదానాల వల్లే తెలంగాణ ఏర్పడిందని టీజేఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ తెలిపారు. తెలంగాణ పీపుల్స్ జేఏసీ, తెలంగాణ సమాఖ్య, జాగో తెలంగాణ, భారత్ బచావో సంఘాల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని వెలికట్ట శివారు రామా ఉపేందర్ గార్డెన్‌లో పదేళ్ల తెలంగాణ-ప్రజల ఆకాంక్షలు అనే అంశంపై చైతన్య సదస్సు నిర్వహించారు.తెలంగాణ పీపుల్స్ జేఏసీ కో కన్వీనర్ కరుణాకర్ దేశాయి అధ్యక్షత తన నిర్వహించిన సదస్సులో కోదండరాం, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేదన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కుప్పకూల్చి తెలంగాణను కుటుంబ జాగీరుగా మార్చారని విమర్శించారు. కమీషన్ల కక్కుర్తితో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టుకు రీడిజైన్ చేశారని, మూడేళ్ల పూర్తి కాకముందే మేడిగడ్డ కుంగిపోవడం కేసీఆర్ దోపిడీకి నిదర్శనమన్నారు. ఒకే కుటుంబం అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకుందని, కాళేశ్వరం ద్వారా జేబులు నింపుకున్నారన్నారు. మీ దృష్టి ఇసుక దందాలు, కాంట్రాక్టుల మీద ఉంది కానీ ప్రజా సంక్షేమం మీద లేదని, సర్కారు నడిపే పద్ధతి ఇది కాదని.. మంచి సొమ్ము తినడం మంచిది కాదని చెప్పినందుకే నాతో కేసీఆర్ గొడవ పెట్టుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలనలో మార్పు కోసం ప్రజలు కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలన్నారు.







24న కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈనెల 24న ఎన్నికల ప్రచారంలో భాగంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కేసీఆర్ ఆశీర్వాద బహిరంగ సభ ఉంటుందని, ఈ సభకు ప్రజలంతా అధిక సంఖ్యల హాజరై విజయవంతం చేయాలని వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పిలుపునిచ్చారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఫైవ్ ఇంక్లైన్ వద్ద ఉన్న మైదానంలో కేసీఆర్ ఆశీర్వాద బహిరంగ సభ ఏర్పాట్లను జ్యోతి పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు లక్ష మందితో కనివిని ఎరగని రీతిలో ఈ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మైదానంలో జరుగుతున్న సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మహిళా అధ్యక్షురాలు మాదాసి తిరుపతమ్మ, స్థానిక కౌన్సిలర్లు సజ్జనపు స్వామి, ముంజంపల్లి మురళి, కో ఆప్షన్ సభ్యులు బేతోజ్ వజ్రమని, బీఆర్ఎస్ నాయకులు అల్లూరి కుమార్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేశాం... ఆదరించండి : గండ్ర జ్యోతి

గణపురం : భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివద్ధి చేశామని ఈ ఎన్నికల్లో తమను ఆదరించాలని వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని బసవరాజు పల్లి గ్రామంలో సర్పంచ్ చెరుకు కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. డబ్బు చప్పులతో కోలాటాల మధ్య ప్రచారం కొనసాగింది. అనంతరం గ్రామంలోని కూడలిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రైతుకు రైతు బంధు అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు పల్లెలు ఎట్లుండే ఇప్పుడు ఎలా ఉన్నాయి. ప్రజలు ఆలోచించాలన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని మరోసారి ఎమ్మెల్యే గా గండ్ర వెంకట రమణారెడ్డిని గెలిపించాలన్నారు. ఎవరు అడగలేకపోయిన వద్దులకు, వికలాంగులకు ఆసరా పెన్షన్ ఇస్తున్నాం. 40 ఏళ్ల క్రితం ఏర్పాటు చెసిన ఎస్ ఆర్ ఎస్ కాలువలు తవ్విన చుక్క నిరులేని పరిస్థితి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో వ్యవసాయి ఆధారిత నీరు అందిస్తున్న నాయకుడు కేసీఆర్ అన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతా అంటున్న బీజేపీ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. పాపం అంటే మల్లి వెనక్కి పోతాం. అన్నారు. ఎన్నికలు రాగానే నాయకులు వస్తుంటారు ఒక్కసారి ప్రజలు వారిని ప్రశ్నించాలన్నారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పొలుసాని లక్ష్మీనరసింహారావు, సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్ర రెడ్డి, ఎస్సీ సంఘం మహిళా అధ్యక్షురాలు కుక్కముడి లావణ్య కుమార్, జిల్లా నాయకురాలు అట్లూరి ఉదయలక్ష్మి, నాయకులు ఉడుత సాంబయ్య. మార్త సుధాకర్, గట్టు రమేష్. తిరుపతి. బానోతు మధు నరేష్. రత్నం రాజు, బండారి రాజ్ కుమార్. మాజీ సర్పంచ్ గండు రమేష్ . తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైంది : కోడెల నరేష్

నవతెలంగాణ-మంగపేట

నిరుద్యోగ భృతి ఇవ్వకుండా, ఉద్యోగాల పేర నోటిఫికేషన్లు ఇచ్చి పేపర్ లీకేజీలకు పాల్పడి రాష్ట్ర యువతను దారుణంగా మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ రాష్ట్ర యువత, ప్రజలు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్ అన్నాడు. యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని రాజుపేట, రమనక్కపేట, నర్సింహాసాగర్ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లోని ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పాలనలో లోపాలను తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ములుగు నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ పథకాలతో పాటు ఆ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజా సంక్షేమం కోసం చేపట్టబోయే పథకాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదల జీవితాల్లో వెలుగులు

- ఆరు గ్యారంటీలపై జోరుగా ప్రచారం

నవతెలంగాణ-మల్హర్‌రావు



కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితేనే పేదల జీవితాల్లో వెలుగులు నిండు తాయని, కాంగ్రెస్ మేనిపేస్టో చైర్మన్, మంథని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబును భారీ మెజార్టీతో ఆదరించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అసెంబ్లీ ప్రచారంలో భాగంగా బుధవారం మండ లంలోని తాడిచెర్ల,మల్లారం,కొయ్యూర్ గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సోనియాగాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారం టీలపై ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ దొంగ హామీలు, మాయమాటలు నమ్మకూడదని, ప్రతి ఒక్కరు కాంగ్రెసను ఆదరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికా రంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మంథని నియోజకవర్గంలో విద్యవైద్యం కు శ్రీదర్ బాబు పెద్దపీట వేశారన్నారు. భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, మండల కాంగ్రెస్ మహిళ అధ్యక్షు రాలు కొండ రాజమ్మ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు,ఎంపిటిసి ఏనుగు నాగరాని, నాయకులు కేశారపు చెంద్రయ్య,తిర్రి సమ్మయ్య, సురేష్‌రావు, ఇందారపు ప్రభాకర్, ఆకుల ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.



24న సీఎం ప్రజా ఆశీర్వాద సభ

- బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండల మల్లయ్య

నవతెలంగాణ-తాడ్వాయి

ములుగు జిల్లా కేంద్రంలో ఈనెల 24న జరిగే సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య కోరారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత ములుగు నియోజకవర్గం అన్ని విధాల అభివద్ధి చెందిందని తెలిపారు. ఈ ప్రాంత అభివద్ధికి సీఎం కేసీఆర్ ఎంతో కషి చేశారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ సమస్యకతతో పనిచేసి ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని అత్యధిక మెజారిటీతో ఆదరించాలని కోరారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను గ్రామ గ్రామాన విస్తతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ 8 రోజులు కష్టపడితే ఐదేళ్లలో మనం ఎంతో అభివద్ధిని చూడొచ్చు అన్నారు. ములుగులో జరుగు సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు విద్యార్థులు, మేధావులు, మహిళలు, అన్ని సామాజిక వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బంగారు సాంబయ్య, యూత్ అధ్యక్షులు డేగల సలేందర్, బండారు అనీల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీల ను విస్మరించిన బీఆర్ఎస్

ఆదివాసి సంఘాల ఐక్య వేదిక

నవతెలంగాణ-మంగపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 10 ఏళ్ల కాలంలో ఆదివాసులను పూర్తిగా విస్మరించిందని ,విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలలో వారికి తీరని అన్యాయం చేసిందని సమన్వయ కర్త కబ్బాక శ్రవణ్ కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని తొం డ్యాల లక్ష్మీపురం గ్రామంలో ఆదివాసీ సంఘాల ఐక్య వేదిక సమా వేశంలో ఆయన మాట్లాడారు. జీవో 14 తెచ్చి జనాభా ప్రాతిపధికన గురుకుల పాఠశాలలో, కళాశాలలో సీట్ల కేటాయింపు చేశారని, తద్వారా ఆదివాసీలకు 10 శాతం మాత్రమే సీట్లు వచ్చాయని ఆవే దన వ్యక్తం చేశారు. జీవో ను రద్దు చేసిన తర్వాత నే ఆదివాసీ లని ఓట్లు అడగాలని అన్నారు. సబ్ ప్లాన్‌నిధులను పక్క దారి మళ్లిస్తూ ఏజెన్సీ సమస్యలను పరిష్కరించట్లేదని వాపోయారు. ఐటిడిఏలను నిర్వీర్యం చేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని, ఆదివాసి హక్కులు, చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో కోరం కిరణ్, గొడ్డే జగన్, యలగొండ రమేష్, తల్లడి అంజి, కల్తీ మల్లేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బడే నాగజ్యోతిని అధిక మెజార్టీతో ఆదరించాలి

- ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట



సంక్షేమ పథకాలు నిరంతరాయంగా కొనసాగాలి అంటే బీఆర్ ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని అధిక మెజారిటీతో ఆదరించాలని ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పస్రా పంచాయతీ మూడవ వార్డులో గడపకు ఎన్నికల ప్రచారం విస్తతంగా నిర్వహించారు. ఈ ప్రచారంలో శ్రీనివాసరెడ్డి పాల్గొని బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించిన పథకాలను ఓటర్లకు వివరించారు. 60 యేండ్ల కాంగ్రెస్ పాలన కాలంలో ప్రజలకు చేసింది ఏమి లేదని, ఈ రోజు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అంటే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని,9 సంవత్సరాల కాలంలో గ్రామాల రూపు రేఖలు మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. ములుగు నియోజకవర్గం జెడ్పీ చైర్మెన్ బడి నాగజ్యోతి నాయకత్వంలో అడుగడుగునా అభివృద్ధి చెందిందన్నారు. ములుగు నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి నాగజోయతిని భారీ మెజారిటీ తో ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎసిఎస్ డైరెక్టర్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి, గ్రామ అధ్యక్షుడు తాటికొండ శ్రీనివాసాచారి, వరదం చందర్ రాజు, ఎడవెల్లి వెంకటరెడ్డి, కొండి రమేష్ ,సాబాది మధు పసునూరి నర్సిరెడ్డి, డేగల అశోక్, పెంతల బాబు ,బైరబోయిన శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, ఎంపెల్లి శ్రీనివాస్, రామటంకి సంపత్, సామ అప్పిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గణపాక సుధాకర్

నవతెలంగాణ-గోవిందరావుపేట

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏర్పాటు చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గనపాక సుధాకర్ అన్నారు. బుధవారం గోవిందరావుపేట మండలం, సోమలగడ్డ గ్రామంలో రైతు సమస్యలపై కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గనపాక సుధాకర్ రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులతో కలసి 20 రోజులుగా వరి కోతలు కోసి వడ్ల రాసులతో కంట కోసం ఎదురు చూస్తున్నారు, వ్యవసాయ శాఖ అధికారులు కానీ, ఐకేపీ వారు కానీ వడ్ల కంట మొదలుపెట్టలేదు.రెండు, మూడు రోజులుగా వాతావరణంలో మార్పు రావడం చుస్తే రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోతారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంటను సకాలంలో గిట్టుబాటు ధరకు కొనలేని హీన స్థితిలో ఉందన్నారు. రైస్ మిలర్లతో కుమ్మక్కై రైతులను దోచుకుంటున్నారని అన్నారు. పంటనుండి క్వింటాకు 10కెజిల నుండి 12కెజిల వరకు వివిధ కారణాలు చెప్పి కోతలు పెడుతున్నారని అన్నారు. ఉచిత ఎరువులు అందిస్తామని ప్రగల్బాలు పలికిన ప్రభుత్వం డీ ఏ పి యూరియా బస్తాలకు వందలు, వేల రూపాయలు పెంచారని అన్నారు. అకాల వర్షాలకు తడిచిన ధాన్యం అమ్ముకోలేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలు అనేకం ఉన్నానాయని అన్నారు. రాత్రి వేళలో వడ్ల కాపలకు వెళ్లగా వారిపై నుంచి ట్రాక్టర్ వెళ్లి చనిపోయినా చలించని కెసిఆర్ ను ఫామ్ హౌస్‌కు పంపించాలని అన్నారు. నష్టపోయిన రైతులకు, చనిపోయిన రైతులకు, ఎక్స్‌గ్రేషియా కుడా ఇవ్వని ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలని కోరారు. దాదాపు తొమ్మిది సంవత్సరాలలో 8000కు పైగా రైతులు తెలంగాణలో ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు. పేదల పక్షపాతి కాంగ్రెస్ అభ్యర్థి సీతక్కను అధిక మెజార్టీతో ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు కందాల వెంకన్న,ప్రధాన కార్యదర్శి పాతూరి జగన్ మోహన్ రావు,కార్యదర్శి గొల్లపూడి సంబశివారావు, పోలేబోయిన రమేష్, రాజమ్మ, సంధ్య ప్రమీల, రమక్క. తదితరులు పాల్గొన్నారు.



కార్తీక దీపోత్సవానికి నూనె వితరణ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో కార్తీకమాస ఉత్సవాలలో భాగంగా ఈనెల 27 నసోమవారం నిర్వహించే కార్తీక దీపోత్సవానికి మండల కేంద్రానికి చెందిన పబ్బ కళ్యాణి శివశంకర్ గౌడ్, ఏటూరునాగారం ఎస్పై గుర్రం కష్ణప్రసాద్‌గౌడ్-శ్రీవాణి దంపతులు ఆలయానికి నూనె క్యాన్లను అందజేశారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు ముసునూరు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి నూనెను అందించిన ఇరువురు దంపతులకు కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

సాగు, తాగు నీరిచ్చిన ఘనత బీఆర్‌ఎస్‌దే..

ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-కొడకండ్ల



పాలకుర్తి నియోజకవర్గం లో తాగు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్‌దేనని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహ ఆవరణలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తనదేనని ప్రజల ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అభివృద్ధి మరింత వెనుక పడుతుంద న్నారు. కొడకండ్ల మండలంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. తాను భూకబ్జాలకు కుంభకోణాలకు పాల్పడలేదని అన్నారు. లోకల్ నాయకుల వల్ల ప్రజలు ఇబ్బంది పడితే సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు మాట్లాడుతూ ఎర్రబెల్లి దయాకర్‌రావు మచ్చలేని మనిషి అని, ఆయనను ప్రజల ఆదరించాలని కోరారు.ముఖ్య నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తలపై దాడులెందుకు ?

- **మంథని ఎన్నికల అధికారికి ఫిర్యాదు**

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

ఒంటరిగా నిలబడితా నన్ను చంపడి కానీ నా కార్యకర్తలపై దాడులెందుకని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు దాడికి పాల్పడిన బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. మంగళవారం రాత్రి మహాముత్తారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో ఉండగా ముత్తారం మండలం ఓడేడు గ్రామ సర్పంచ్ సిరికొండ బక్కారావు, ఆయన భార్య పద్మపై కొందరు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు హత్యాయత్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. బుధవారం మంథని చౌరాస్తా నుంచి భారీగా ర్యాలీగా వెళ్లి బక్కన్నపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని మంథని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ తరపున మహాముత్తారం మండలానికి చెందిన ఈ ఘటనలో అతనికి తీవ్ర గాయాలు కాగా ప్రస్తుతం అతడి ప్రాణాలకు ముప్పు ఉందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ప్రచారం చేస్తే కాంగ్రెస్ పార్టీ నేతలు, క్యాడర్‌పై దాడులు చేస్తామని బెదిరించారని తమ కార్యకర్తలు చెబుతున్నట్లు వాపోయారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేయడానికి నియోజకవర్గంలో స్వేచ్ఛాయుతమైన వాతావరణం లేదని అధికారుల దష్టికి తీసుకపోయినటు తెలిపారు. పోటీ అభ్యర్థులను బెదిరించడం బీఆర్ఎస్ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి, అతని అనుచరులు నా క్యాడర్‌ను, నాయకులను భౌతికంగా చంపుతామని బెదిరించడం ద్వారా భయాం దోళన పరిస్థితులను సృష్టించే అవకాశం ఉందన్నారు. ఇక్కడి పరిస్థి తులను దృష్టిలో ఉంచుకుని, మంథని నియోజకవర్గాన్ని సున్నితమైన ప్రాంతంగా పరిగణించి, శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రత్యేక భద్రతా బలగాలను ఏర్పాటు చేయాలన్నారు.

అటవీ ఉత్పత్తుల కొనుగోలు వేగవంతం

- **జీసీసీ మేనేజర్ జాటోతు దేవ్**

నవతెలంగాణ-తాడ్వాయి

అటవీ ఉత్పత్తుల కొనుగోలు వేగవంతం చేయాలని గిరిజన సహకార సంస్థ ఏటూర్ నాగారం (జిసిసి మేనేజర్)మేనేజర్ జాటోతు దేవ్ సూచిం చారు. మండలంలోని పెట్రోల్ బంకులు, జీసీసీ గోదాంలను పరిశీలించి, అటవీ ఉత్పత్తి కొనుగోలు కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. అనంతరం సిబ్బందితో సమావేశమయ్యారు. సందర్భంగా జిసిసి మేనేజర్ జాటోతు దేవ్ మాట్లాడుతూ ప్రస్తుత సీజన్‌లో విషముష్టి గింజలు, తేనె, కర క్కాయలు, నల్ల జీడి, ఎండు ఉసిరి, నరమామిడి చెక్క, ముసిడిక పిక్కలు, తదితర నాణ్యమైన రకాలు గిరిజనుల వద్ద నుంచి కొనుగోలు చేయాలన్నారు. తేనె రూ. 225, విష ముష్టి గింజలు రూ.70, చిల్లగింజలు రూ.35, చింత పండు రూ. 70, నర్ర మామిడి చెక్క రూ.32, విప్పగింజలు 23 రూపాయలు, ఇప్పపువ్వు రూ.30, కానుగ గింజలు రూ.10, నల్ల జీడి గింజలు రూ.12 , కుంకుడు కాయలు 15 రూపాయలు నాణ్యమైన రేట్లు పెంచామని తెలిపారు. తక్కువ ధరలకు ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించరాదని తెలిపారు. అంతరిస్తున్న జీవనాధార వక్ష సంపదను కాపాడడంతో పాటు ఉత్పత్తుల సేకరణతో గిరిజన ఆదాయం పెంచి లక్ష్యంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు వజ్ర సాంబయ్య, సతీష్, కాటాపూర్ జిసిసి సేల్స్ మెన్, బద్రు, ఆదివాసి నాయకుడు వట్టం బాలరాజు, ఉత్పత్తుల సేకరణ దారులు సమ్మయ్య, ముత్తయ్య గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.



25న ప్రజా నాయకుడు మాణిక్ సర్కార్ సభ

- **జయప్రదం చేయండి : సీపీఐ(ఎం)**

నవతెలంగాణ-వాజేడు

భద్రాచలం సీసీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోసం త్రిపుర మాజీ ముఖ్యమంత్రి, ప్రజా నాయకులు మాణిక్ సర్కార్ ఈ నెల 25 న వాజేడు మండలం జగన్నాధపురంలో జరిగే సభకు ముఖ్య అతిధిగా హాజరవుతున్నారని జయప్రదం చేయలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి కోరారు. బుధవారం జగన్నాధపురం లో సభ జరిగే ప్రదేశాన్ని ఆయన సందర్శించిన అనంతరం మాట్లాడుతూ కారం పుల్లయ్య విజయం కోసం ఆదర్శ ముఖ్యమంత్రి అయినా ప్రజా నాయకుడు మాణిక్ సర్కార్ రానున్నారని, త్రిపుర రాష్ట్రాన్ని ప్రజాప్రథంలో నడిపిన నాయకుడు సర్కార్ అని అన్నారు. ప్రజల మనిషి ప్రజా సమస్యల పై పోరాడే ప్రజా నాయకుడు పుల్లయ్య అని అన్నారు. పోడు భూముల పట్టాల కోసం, తునికాకు బోనస్ కోసం, వ్యవసాయ కార్మికుల, కార్మికుల, రైతంగా సమస్యలకోసం పోరాడే దమ్మున్న నాయకుడు పుల్లయ్య అన్నారు. సీపీఐ(ఎం) అభ్యర్థిని ఆదరించేందుకు ప్రజలు మద్దతు తెలిపాలన్నారు. తన గెలుపు కోసం శనివారం మధ్యాహన్నం 12గంటలకు జగన్నాధపురం లో సభ జరుగుతుందని, ఈ సభలో సర్కార్‌తో పాటు పార్టీ కేంద్రకమిటీ సభ్యులు బీ



వెంకట్, సీపీఐ(ఎం) అభ్యర్థి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ హాజరు కానున్నారని అన్నారు. సభను ప్రజలు జయప్రదం చేయలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరెడ్డి సాంబ శివ, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి రావు, అఖిల్ కాలేష్, సతీష్ తదితరలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోయి గోసపడుతాం

- **బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**
- **సీతక్క ములుగు ప్రజలకు చేసింది ఏమీ లేదు**
- **ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

నవతెలంగాణ -ములుగు

కాంగ్రెస్ మాటలు నమ్మితే మోసపోయి గోసపడతామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. 6గ్యారెంటీల పేరుతో వస్తున్న నేతలు పక్క రాష్ట్రం చత్తీస్గడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ....అదే గ్యారెంటీలు అమలు చేయడం లేదని, అలాంటివారు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తానంటే నమ్మేది ఎలా అని ఆమె ప్రశ్నించారు. రానున్నది బీ ఆర్ ఎస్ ప్రభుత్వమని, ములుగులో అడ్డంకిగా ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేని గద్దె దించాలని పిలుపునిచ్చారు. బుధవారం వెంకటాపూర్‌లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ 20 సంవత్సరాల రాజకీయ అనుభవం కలిగిన ధనసరి అనసూయ



ములుగు నియోజకవర్గానికి చేసిందేమీ లేదని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ప్రజల కష్టసుఖాల్లో తోడు ఉంటానని తన తుది శ్వాస వరకు ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్నారు. ములుగు ఎన్నికల ఇన్‌చార్జి ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం ములుగు ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క కరోనా సమయంలో హైదరాబాద్ నుంచి మూటలు తెప్పించి కెమెరాల ముందు మూటలు మోస్తూ చత్తీస్గడ్ ప్రజలకు పంచిందే తప్ప ములుగు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శించారు. గ్రావిటీ కెనాల్ ద్వారా నీళ్లు రప్పించి వెంకటాపూర్‌లోని పదివేల ఎకరాల భూమిని సస్య శ్యామలం చేయనున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి విజయం సాధించగానే వెంకటాపూర్ పట్టణంలో ఫంక్షన్ హాల్ నిర్మించి ఇవ్వనున్నట్లు వెల్లడించారు. దివంగత మంత్రి చందూలాల్ తనయుడు అజ్మీర ధర్మసింగ్ మాట్లాడుతూ తన తండ్రి తర్వాత ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రహల్లాద్ చందులాల్ ఆశయ సాధనకు కృషి చేస్తాడని నమ్మామని, కానీ బీఆర్ఎస్‌కు ద్రోహం చేసి బిజెపిలోకి వెళ్లడం నమ్మకద్రోహమే అవుతుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజారిటీతో ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటాపూర్ ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిగ గోవింద నాయక్, వెంకటాపూర్ మండల పార్టీ అధ్యక్షుడు ఇనుగాలా రమణారెడ్డి, రమా జగదీష్, స్థానిక పార్టీ నేతలు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఆదరిస్తే మరో ఐదేండ్లు సేవకుడిగా పని చేస్తా...

- **కాటారం ఎన్నికల ప్రచారంలో పుట్ట మధు**

నవతెలంగాణ-కాటారం

మీ ఆదరణ ఆశీర్వాదం ఉంటే మరో ఐదేళ్లు మీ సేవకుడిగా పనిచేస్తానని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ అన్నారు. బుధవారం కాటారం మండలం చింతకాని, అంకుషాపూర్ గ్రామాలలో జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ తో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టి, బీసీ లను రాజకీయంగా ఎదగనీయలేదని అన్నారు. తాను ఒక్కడిగా ఈ స్థాయికి ఎదిగితే అనేక కుట్రలు కుతంత్రాలు చేస్తున్నారని వాపోయారు. మంథని నియోజకవర్గంలో ఒక్కటిగా ఎదిగిన తనను అడ్డుతప్పిస్తే ఇక నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు అడ్డు ఎవరు ఉండరని కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. మంగళవారం రాత్రి మహా ముత్తారం మండలం మీనాజీపేట లో ఓడేడు సర్పంచ్ మాజీ నక్సలైట్ బక్కారావు ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నం చేస్తుండగా స్థానిక మాజీ జెడ్పిటిసి మందల రాజిరెడ్డి అడ్డుకున్నారని అన్నారు. దీంతో బక్కరావు కత్తితో దాడి చేశారని తెలిపారు. నాయకుల మధ్య ఘర్షణలు జరిగితే బాధ్యత వహించాలని అన్నారు. భక్కారావు మాట్లాడిన తీరు రాజకీయ కుట్ర దాగి ఉందని మంథని నియోజకవర్గ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఓటు విలువ తెలుసుకుంటేనే మన



భవిష్యత్తు తరాలు బాగుపడతాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ నక్సలైట్లను, రౌడీలను పార్టీలో చేర్చుకొని భయానక వాతావరణం సృష్టిస్తున్నారని విమర్శించారు. అధికారం చేజిక్కించుకోవాలని కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పథకాలతో మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు ఆధారిత ప్రాంతాల్లోని రైతులకు అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ అనేక పథకాలు అమలు చేస్తుంటే అబద్ధాలతో అధికారంలోకి రావాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని విమర్శించారు. మళ్లి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మరిన్ని గొప్ప పథకాలు అమలవుతాయని తెలిపారు.

అంతం చేసేందుకు కుట్ర : పుట్ట మధుకర్

మల్హర్‌రావు/మహాదేవపూర్ : అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ వాళ్ళు నన్ను చంపడానికి ప్రయత్నం చేస్తున్నారని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ ఆరోపించారు.మహాముత్తారం మండలం మినాజీపేట ఘటనపై మంథని ఎన్నికల అధికారి ఫిర్యాదు చేశారు. మంథని నియోజకవర్గంలోని కొన్నేళ్లుగా పరిపాలన చేసిన కాంగ్రెస్ నాయకులు మళ్లీ ఈసారి కూడా అధికారంలోకి రావాలని అడ్డుగా తనను అంతం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేర చరిత్ర ఉన్నోళ్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటూ మంథనిలో అరాచకాలు చేస్తూ తమపై అరోపణలు చేస్తూ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారన్నారు. మాజీ నక్సలైట్లు, రౌడీయిజం చేసోటోళ్లను కాంగ్రెస్ ప్రోత్సహిస్తున్నటు తెలిపారు. ముత్తారం మండలం ఓడేడ్ గ్రామ సర్పంచ్ బక్కారావుకు మహాముత్తారం మండలం మీనాజీపేటలో ఏం పని ఉందని ఆయన ప్రశ్నించారు. ఎలక్షన్ ఏజేంట్ కాకుండా అర్ధరాత్రి వెళ్లడం వెనుక కుట్ర దాగి ఉందన్నారు. ఓటర్లకు డబ్బులు పంచే క్రమంలో అక్కడ ఉన్న బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు మందల రాజిరెడ్డి, అనిల్‌రెడ్డి అడ్డుకుంటే దాడికి పూనుకున్నారని అన్నారు. జరిగిన సంఘటనపై బాధ్యత వహించాలని డిమాండ్ చేయాల్సింది పోయి పుట్ట మధు అంతు చూస్తామని బీఆర్ఎస్ నాయకుల ఇండ్లపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయాలంటూ బక్కారావు పిలుపునివ్వడం వెనుక కుట్ర దాగి ఉందని ఆరోపించారు.

బక్కారావుపై దాడి అప్రజాస్వామికం

దాడికి నిరసనగా బంద్ సంపూర్ణం

నవతెలంగాణ-మల్హర్ రావు

మంథని, ముత్తారం మండలంలోని ఓడేడ్ గ్రామ సర్పంచ్ బక్కారావు దంపతులపై మహాముత్తారం మండలంలోని మినాజీపేట గ్రామ సమీపంలో బిఆర్ఎస్ నాయకులు అనూహ్యంగా దాడి చేయడం అప్రజాస్వామికమని, దాడిని మండల కాంగ్రెస్ పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితేల రాజయ్య, భూపాలపల్లి జిల్లా ఎస్సీసేల్ అధ్యక్షుడు దండు రమేష్, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మలు తెలిపారు. దాడికి నిరసనగా బుధవారం మండలంలోని తాడిచెర్ల, కొయ్యూర్, మల్లారం, రుద్రారం గ్రామాలతోపాటు అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు, దుకాణాలు సంపూర్ణంగా బంద్ చేపట్టినట్లు తెలిపారు. మంథని నియోజకవర్గంలో మహాముత్తారంలో ప్రచారం చేసి వస్తుండగా దాడి చేయడం అప్రజా స్వామికమన్నారు. దాడికి పాల్పడిన బీఆర్ఎస్ గుండాలపై పోలీసులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సింగిల్ విండో డైరెక్టర్లు వొన్న తిరుపతి రావు, ఇప్ప మొండయ్య, సంగ్గెం రమేష్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, నాయకులు కేశారపు చెంద్రయ్య, డిజె శ్రీనివాస్, ఇందారపు ప్రభాకర్, జంగిడి శ్రీనివాస్, జంగిడి సమ్మయ్య, మామిడి కొండయ్య, లింగన్నపేట రమేష్, శ్రీధర్, బూడిద నరేశ్, బొబ్బిలి రాజు, రాగం మహేందర్, కుంట సది, ఆర్ని రాజబాబు, సమ్మయ్య, మధు, సాత్విక్, ఆకుల ఓదెలు, రాములు పాల్గొన్నారు.









దాడిని ఖడిస్తుంన్నాం : శ్రీధర్‌బాబు

మహదేవ్‌పూర్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం మీనాజిపేట గ్రామ సమీపంలో బక్కన్న పై, అతని భార్య పై జరిగిన దాడిని ఖడిస్తున్నామని మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నాఉ. ఎన్నికల ముందే మొదలు పెట్టిన గుండా రాజకీయం, రౌడీ రాజకీయం ఎన్నికల తర్వాత ఎలా ఉంటుందో, ఎలాంటి పరిస్తుతులు ఉంటాయో అర్థం చేసుకో వాలన్నారు. దాడీ చేసిన వారిపై కటిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కాటారం: ముత్తారం మండలం ఓడేడు సర్పంచ్ బక్కారావుపై దాడికి నిరసనగా బుధవారం కాటారం కేంద్రంలో బందు రాస్తారోకో నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మహాముత్తారం మండలంలో మంగళవారం ప్రచారం చేస్తున్న ఓడేడ్ సర్పంచ్ బక్కారావు మీద 30 మంది టిఆర్ఎస్ నాయకులు భౌతిక దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పోలీసు యంత్రాంగం పూర్తి విచారణ జరిపి దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఓటమి భయంతో బీఆర్ఎస్ అభ్యర్థి అతని అనుచరులతో సామాన్య ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. శ్రీధర్ బాబుకి ప్రజల్లో వస్తున్న ఆదరణ జీవించుకోలేక పుట్ట మధు రౌడీ రాజకీయాన్ని మొదలు పెట్టారని ఆరోపించారు. మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య మహిళా మండల అధ్యక్షురాలు ఎంపీటీసీ జారి మహేశ్వరి రమేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం: బక్కరావు మీద జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం బంద్, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. మహా ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంపూర్ణ బంద, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి ప్రధాన అనుచరులు మంగళవారం మహా ముత్తారం మండలంలో ప్రచారం చేస్తున్నటువంటి బక్కారావు మీద కొందరు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు భౌతిక దాడులకు దిగి గాయపరిచారు. దుండగులు తిరిగి వారినే గాయపరిచినట్లు నాటకం మొదలు పెట్టారు. తగిలిన గాయాలను, కత్తిపోట్లను చూపించకుండా కేవలం చొక్కా మీద ఉన్న రక్తపు మరకలను మాత్రమే చూపి స్తున్నారు. అక్కడ జరిగిన నిజానిజాలు గ్రామ ప్రజలకి తెలుసునని పోలీసు యంత్రాంగం పూర్తి విచారణ జరిపి దుండగులను అరెస్టు చేసి శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్: ఒడేడు సర్పంచ్ బక్కన్నపై బీఅర్ఎస్ గూండాల దాడి చేయడం సిగ్గుచేటని, గుండా, రౌడీ రాజ్యం తో ప్రజలను భయపెట్టాలని చూస్తే ప్రజలు కర్రు కచివాత పెడతారని మండల అధ్యక్షులు అక్బన్‌ఖాన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటమి భయంతో దాడులను ప్రోత్సహిస్తున్నారన్నారు. దాడులు చేస్తే చూస్తూ ఊరకోబోమని అన్నారు. శ్రీధర్‌బాబు భారీ మెజారిటీతో గెలవబోతున్నాడని తెలిసి ఓర్వ లేకనే దాడులు చేస్తున్నారని, అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాబు, సహకార బ్యాంకు ఛైర్మన్ సల్ల తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మతినికాన్, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్ : మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంపూర్ణ బంద్ నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమా వేశంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాట్లాడుతూ.. ఓడేడ్ సర్పంచ్ బక్కారావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. పార్టీ మండల అధ్యక్షులు ఎండి.అక్బర్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, కోట రాజబాబు, ఎంపీ టీసీ ఆకుతోట, సుధాకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మతిన్‌ఖాన్ మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాడులతో భయబ్రాంతులకు గురిచేస్తున్నారు

ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మంథని నియోజకవర్గంలో మాజీ నక్సలైట్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చు కుని అరాచకాలు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆరోపించారు. మహాముత్తారం మాజీ జెడ్పీటీసీ సభ్యుడు మందల రాజిరెడ్డిపై కాంగ్రెస్ సర్పంచ్, మాజీ నక్సలైట్ బక్కారావులు కత్తితో దాడి చేయడాన్ని ఖండించారు. మాజీ నక్సలైట్లను పార్టీలో చేర్పించుకుని వాళ్లకు మారణాయుధాలు ఇచ్చి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులపై దాడులకు పాల్పడడం సరికాదన్నారు. మాజీ నక్సలైట్లు బక్కారావు, చంద్రన్న లాంటి వాళ్లను ఉపయోగించుకుని భయబ్రాంతులకు గురిచేస్తున్నారన్నారన్నారు. ఓడేడు సర్పంచ్ బక్కారావుకు ముహముత్తారం మండలం వెళ్లాల్సిన అవసరం ఏముందని, అక్కడ ఆయన సామాజికవర్గం ఏమీ లేకున్నా గతంలో నక్సలైట్‌గా ఆప్రాంతంలో తిరిగిన చరిత్ర ఉండటం మూలంగానే భయానక వాతావరణం సష్టించాలని కాదా అని ప్రశ్నించారు.

రాజిరెడ్డిపైపై దాడి అమానుషం: బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు



మహాముత్తారం మండల మాజీ జెడ్పీటీసీ మందల రాజిరెడ్డిపై కాంగ్రెస్ నాయకుడు బక్కరావు దాడిచేయడం అమానుషమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఓటమి భయంతోనే కాంగ్రెస్ నాయకులు దాడులకు పూనుకున్నట్లుగా ఆరోపిం చారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న కాంగ్రెస్ నాయకులకు ఓటు అనే ఆయుధంతో బుద్దిచెప్పి పుట్ట మధును మంథని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. మండల రైతు బంధు సమితి అధ్యక్షులు గోనె శ్రీనివాసరావు, పాక్స్ ఛైర్మెన్ రామారావు, వైస్ ఛైర్మన్ మల్కా సూర్యప్రకాశరావు, మండల నాయకులు తాజొద్దిన్, వాల యాదగిరి రావు, కోట రవి, తాడిచెర్ల ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, మండల అధికార ప్రతినిధి, కాళేశ్వర ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్ బండి రాజయ్య, గ్రామ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ రావు, మండల బీసీ సెల్ అధ్యక్షులు గుమ్మడి రవి, నాయకులు తాంఢ్ర మల్లేష్, సదానందం, మంథని సమ్మయ్యలు పాల్గొన్నారు.

రాజిరెడ్డిపై దాడికి నిరసనగా రాస్తారోకో..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



వ ం వ ే దే వ వ్ రా ం్ మండలంలోని సూరారం గ్రామంలో గ్రామ సర్పంచ్, గ్రామ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహాముత్తారం మాజీ జెడ్పిటిసి మం దాల రాజిరెడ్డిపై జరిగిన దాడిని ఖండిస్తూ గ్రామ ప్రధాన కూడలిలో భారీ రాస్తారోకో నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ ,యూత్ అధ్యక్షులు కేశవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, బీసీ సెల్ అధ్యక్షులు కిష్టయ్య, ఎస్టీ సెల్ అధ్యక్షులు సమ్మయ్య సీనియర్ నాయకులు రత్న లచ్చిరెడ్డి, మోహన్ రెడ్డి, రమేష్‌రెడ్డి, దుర్గయ్య, మల్లయ్య రమేష్‌రెడ్డి, యువ నాయకులు శ్రీధర్, సంతోష్ , రవి సాగర్, సాయి, గోపి, నరేష్ ,శివ, సోషల్ మీడియా ఇంచార్జ్ వేల్పుల రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే దాడులు : బీఆర్ఎస్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మంథని నియోజకవర్గంలో ఓటమి భయంతోనే దుద్ధిళ్ల శ్రీధర్ బాబు అలజడి సృష్టిస్తున్నారని, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూడలేక భౌతిక దాడులకు పాల్పప డుతు న్నారని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.ఒక్కరోజే మంథని, ముత్తారం లో ఎంపీపీ కారు పై దాడి, ఆటో పై దాడి, మహ ముత్తారంలో ఏకంగా మాజీ జెడ్పీటీసీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కీలక నేత మందల రాజిరెడ్డి పై చేసిన దాడిని ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి చర్యల కు పాల్పడుతున్న బక్కరావు మాజీ నక్సలైట్, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు, వారి సోధరుడు శ్రీనుబాబుపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ శ్రీపతిబాపు, సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్, మంథని నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ మహిళ నియోజకవర్గం ఇంఛార్జి గీత బాయి, మహిళ అధ్యక్షురాలు స్వప్న, మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చందు బీసీ సెల్ మండల అధ్యక్షులు కరేంగుల బాపురావు, యూత్ మండల అధ్యక్షులు ఆలీంఖాన్, బీఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కురతోట రాకేష్, సోషల్ మీడియా ఇంఛార్జి దబ్బెట రవీందర్, సింగిల్ విండో డైరెక్టర్ లు ఇబ్రహీం, తోట సుధాకర్, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

శబరిమల యాత్రకు అద్దెకు ఆర్టీసీ బస్సులు

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-2డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులను శబరిమల యాత్రకు అద్దెకు ఇవ్వబడునని ఆర్టీసీ వరంగల్-2 డిపో మేనేజర్ సురేష్ తెలిపారు. 36 సీట్లు సూపర్ లక్జరీ, 40 సీట్ల డిలక్స్, 49 సీట్ల ఎక్స్‌ప్రెస్ బస్సుల ను శబరిమల చేరుకునేందుకు మీకు అనుకూలమైన రూట్‌లో ప్రయాణించేందుకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. బస్సులో గురుస్వామికి ఉచిత ప్రయాణంతోపాటు అదనంగా 5గురు(ఇద్దరు వంటవాళ్లు, సహాయకుడు) ఇద్దరు మణికంటలకు ఉచిత ప్రయాణం అవకాశం కూడా కల్పిస్తామన్నారు. అనుభవం కలిగిన డ్రైవర్లతో శబరిమల ప్రయాణం జరుగుతుందన్నారు. సూపర్ లగ్జరి సీటింగ్ సంఖ్యకు ఒక్క కిలోమీటర్‌కు రూ.65లు ఉంటుందని, డీలక్స్ 40 సీట్ల కెపాసిటికి కిలోమీటర్‌కు రూ.65వేలు, ఎక్స్‌ప్రెస్ 50 సీట్ల కెపాసిటికి రూ.69లు కిలోమీటర్‌కు ధ నిర్ణయించడం జరిగిందన్నారు. మరిన్ని వివరాల కోసం 9959226048 మొబైల్ నెంబర్, విలేజ్ బస్సు ఆఫీసర్ చల్లా శ్రీనివాస్‌ను సంప్రదించాలన్నారు.



ఎంపీటీసీ భర్త నాగరాజుకు కాంగ్రెస్ పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలం కాళేశ్వరం ఎంపీటీసీ మమత భర్త నాగరాజును గుర్తు తెలియని వ్యక్తులు బుధవారం దాడి చేయడం జరిగింది. తీవ్రగాయాలతో నాగరాజు మహాదేవపూర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన కాంగ్రెస్ నాయకులు ఆసుపత్రికి వచ్చి నాగరాజును పమర్శించి విషయం తెలుసుకున్నారు.



లక్ష్మారెడ్డి కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు బండం లక్ష్మారెడ్డి దశదిన కర్మలో బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానఇన పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దాడులు తప్ప ప్రజా శ్రేయస్సు అవసరం లేదా ? : బీఎస్పీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఒకరికొకరు దాడులు తప్ప ప్రజల శ్రేయస్సు అవసరం లేదా అని మంథని ఎమ్మెల్యే బీ ఎస్పీ అభ్యర్థి చల్లా నారాయణరెడ్డి ప్రశ్నించారు. బుధవారం ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకుల కాలంలో మంథని నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని, దాడుల్లో ముందుందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. మంథని నియోజకవర్గ బాగుపడాలంటే బహుజన సమాజ్ పార్టీ రావాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి.. అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి నాయకులకు ఒకరిపై ఒకరు దాడి చేసుకునేందుకే సమయం లేదని, ఇంకా ప్రజల శ్రేయస్సు ఎప్పుడు పట్టించుకుంటారని ఎద్దేవా చేశారు. తనను ఆదరిస్తే రానున్న రోజుల్లో మంథని నియోజక ప్రజల్ని అభివృద్ధిలో అంబరాన్ని ఎక్కిస్తానని అన్నారు. రాజకీయంలో దాడులు విరుద్ధమని, నేతల కోసం ప్రజలు దాడులు చేసుకుంటే ప్రజలకే గాయాలవుతున్నాయి తప్ప నేతలకు ఎలాంటి బాధ లేదని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా ఇక్కడి ప్రజలు ఆలోచించి, వచ్చే ఎన్నికల్లో ఏనుగు గుర్తుపై ఓటేసి, ఒక్కసారి అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

నవతెలంగాణ
జనగామ
గురువారం నవంబర్ 23, 2023 www.navatelangana.com

ఓటర్లను ప్రలోభ పెడుతున్నారంటూ ఫిర్యాదు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

అధికార బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను ప్రలోభ పెడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని ఆరోపిస్తూ జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన యువకులు బుధవారం రిటర్నింగ్ అధికారి మరళీకృష్ణకు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అనుచరులుగా చెప్పుకుంటున్న కొండయ్య అనే వ్యక్తి గ్రామ సర్పంచ్ ముక్క రాజయ్యతో కలిసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తామని పలువురు గ్రామస్తుల వద్ద ఆధార్ కార్డులను సేకరిస్తున్నారని, అటువంటి వ్యక్తులపై, అందుకు సహకరిస్తున్న వారిపై ఎన్నికల నిబంధనల మేరకు చట్ట పరిధిలో చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన ముక్క కుమారస్వామి తదితరులు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.



- సిబ్బంది, ఈవీఎంలు, వాహనాలు సిద్ధం
- ఎనికల అధికారి, కలెక్టర్ శివలింగయ్య

ఎన్నికల నిర్వహణకు సర్వం సన్నద్ధం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఈ నెల 30న జరిగే తెలంగాణ రాష్ట్ర శాసన సభ సాధారణ ఎన్నికలను జిల్లాలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య చెప్పారు. బుధవారం కలెక్టరేట్‌లోని మీడియా సెంటర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన డిసిపి సీతారాంతో కలిసిమాట్లాడారు. జనగామ జిల్లా వ్యాప్తంగా గత నెల అంటే అక్టోబర్ 31 నాటికి 7,37,753 మంది ఓటర్లు ఉన్నారని, వీరిలో జనగామ నియోజకవర్గంలో 2,37,108 మంది ఓటర్లుగా నమోదు కాగా, స్టేషన్‌ఘన్‌పూర్ లో 2,49,155, మంది ఓటర్లుండగా, పాలకుర్తి నియోజకవర్గంలో 2,51,490 మంది ఓటర్లున్నారని వివరించారు. 80 సంవత్సరాలు పైబడిన సీనియర్ సిటిజన్స్‌గా జిల్లా వ్యాప్తంగా 929 మంది ధరఖాస్తు చేసుకోగా 814 మందిని అధికారులు అర్హులుగా గుర్తించారని, వారంగా ఈ నెల 21 నుండి 25 వరకు ఇంటి వద్దనే ఓటు వేయొచ్చని, అందుకు తగ్గ ఏర్పాట్లు అధికారులు చేస్తున్నారన్నారు. ఇంటి వద్దనే ఓటు వేసేందుకు జిల్లా వ్యాప్తంగా 697 మంది దివ్యాంగులు ధరఖాస్తు చేసుకోగా 622 మందిని అధికారులు అప్రూవ్ చేశారన్నారు. ఇంటి వద్ద ఓటు వేసేందుకు ధరఖాస్తు చేసుకున్న వారి వద్దకు అధికారులు వెళ్ళినప్పుడు ధరఖాస్తు దారుడు లేనిపక్షంలో 2వ సారి వెళ్తారని, అప్పుడైనా ఓటు వేయొచ్చని, అప్పుడు కూడా ఇంటి వద్ద ఓటరు లేనిపక్షంలో అతని ఓటు కోల్పోయినట్లేనని, ఒక సారి ఇంటి వద్ద ఓటింగ్ కోసం ధరఖాస్తు చేసుకున్న ఓటర్‌ను పోలింగ్‌కేంద్రంలోకి అనుమతించరనితెలిపారు. హోం ఓటింగ్ కోసం జనగామ నియోజకవర్గంలో 371 మంది, స్టేషన్‌ఘన్‌పూర్‌లో571, పాలకుర్తి నియోజకవర్గంలో534 మంది ధరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ప్రతి ఓటరుకు ఓటరు గుర్తింపు కార్డును అందిస్తున్నామని, ఓటు వేసేందుకు ఓటరు సమాచార స్లిప్‌తో పాటు ఏదేని ఫోటో గుర్తింపు కార్డును పోలింగ్ కేంద్రానికి వెంట తీసుకువెళ్ళాలని కలెక్టర్ సూచించారు. జనగామ నియోజకవర్గంలో 19మంది, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం నుండి 19, పాలకుర్తి నుండి 15 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని,అందుకు సంబంధించిన ఈవిఎంలు, పోస్టల్ బ్యాలెట్‌లు అన్నీ సిద్ధంగా ఉన్నాయని,పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 23 వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని, ఈ నెల 25 వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఉంటుందని తెలిపారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు...

జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న మూడు నియోజకవర్గాలకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జనగామ నియోజకవర్గానికి సంబంధించి జిల్లా కేంద్రంలో హన్మకొండ రోడ్డులోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల,స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో అక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, పాలకుర్తి నియోజకవర్గానికి సంబంధించి అక్కడి సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన సదుపాయాలను కల్పిస్తున్నట్లు చెప్పారు. మూడు నియోజకవర్గాల ఓట్లను లెక్కించేందుకు జనగామ మండలం పెంబర్తి గ్రామంలోని విద్యా భారతి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వివిధ రాజకీయ పార్టీల నుండి సువిధ యాప్ ద్వారా 629 ధరఖాస్తులు రాగా 479 ధరఖాస్తులను పరిశీలించి అవసరమైన అనుమతులను ఇచ్చినట్లు చెప్పారు. సి-విజిల్ ద్వారా 96 ఫిర్యాదులు రాగా 82 ఫిర్యాదులను పరిష్కరించినట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 861 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, వీటిలో 240 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మకమైనవిగా గుర్తించామని, సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాల్లో లోపల, బయట కెమెరాలను ఏర్పాటు చేసి ఓటింగ్ సరళిని పర్యవేక్షిస్తామన్నారు. మిగతా పోలింగ్ కేంద్రాల్లో బయట సిసి కెమెరాలను ఏర్పాటు చేసి శాంతి భద్రతల సమస్యలు రాకుండా పోలీసులు పర్యవేక్షిస్తుండగా సమస్యాత్మకమైన కేంద్రాల్లో పోలీసులతో పాటు జిల్లా,రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లో ఎన్నికల అధికారులు పర్యవేక్షిస్తారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల ద్వారా ఇప్పటి వరకు దాదాపుగా 7 కోట్ల విలువైన నగదు, బంగారం, వెండి ఆభరణాలను సీజ్ చేసినట్లు, 17 లక్షల విలువైన మద్యాన్ని పట్టుకున్నట్లు చెప్పారు.

డీసీపీ సీతారాం మాట్లాడుతూ ఎన్నికల విధుల కోసం 59.5 సెక్షన్‌ల పోలీస్ ఫోర్స్ జిల్లాకు అవసరమని, ఇప్పటి వరకు 13.5 సెక్షన్‌ల ఫోర్స్ వచ్చిందని, ఇంకా 46 సెక్షన్‌ల ఫోర్స్ రావల్సి ఉందని, జిల్లాలో ఉన్న ముగ్గురు ఏసీపీ (ఏసీపి)లు ఎన్నికల విధుల్లో ఉంటారని, ప్రస్తుతం ఉన్న 9 మంది సిఐలకు అదనంగా 15 మంది సిఐలు అవసరమవుతారని వివరించారు. ఎలాంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా జిల్లాలో ఎన్నికలు సక్రమంగా నిర్వహిస్తామనే ధీమా ఉందన్నారు.ఈవిలేకరుల సమావేశంలో మీడియా ఇంచార్జి దామోదర్ రావు, కలెక్టరేట్ ఎ.ఓ.రవీందర్, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

జై కొట్టు 500 పట్టు...

- ఎటు చూసినా వాళ్లే...? ఉదయం ఒక పార్టీ...
- సాయంత్రం మరొక పార్టీ... బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ప్రచారం

నవతెలంగాణ-ఇనుగుర్తి

పోలింగ్ సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ఇనుగుర్తి మండలంలో ప్రచారం హోరెత్తిపోతోంది. ప్రధాన పార్టీల నాయకులు డబ్బు వరదలా ఖర్చు పెడుతున్నారు. ఏ పార్టీ ర్యాలీలో చూసినా అవే మొఖాలు కనిపిస్తున్నాయి. ఉదయం ఒక పార్టీ, సాయంత్రం మరొక పార్టీ. కూలిపనికి వెళ్లే వ్యవసాయ కార్మికులంతా ప్రచారంలోకి దిగిపోయారు. దీంతో ఏ పార్టీ ర్యాలీ చూసినా కుప్పలు కుప్పలుగా జనం కనిపిస్తున్నారు. జై కొట్టు.. 500 పట్టు అనే నినాదం ఇక్కడ బాగా పనిచేస్తోంది. ప్రత్యర్థులను టార్గెట్ చేస్తూ ప్రసంగాలు నడుస్తున్నాయి. కోట్ల విలువ హామీలు ప్రకటిస్తున్నారు. లెక్కల్లోకి రాని వాహనాలు, జెండాలు, టోపీలు, జనం ర్యాలీల్లో కనిపిస్తున్నారు. వ్యవసాయ కార్మికులు కూలీ పనులకు రాక రైతులు అల్లాడిపోతున్నారు. రెండు గంటలు తిరిగితే 500 వస్తున్నాయంటూ ప్రచారానికి వెళుతున్నారు. దీంతో వ్యవసాయ పనులు నత్త నడకన నడుస్తున్నాయి. దీనిని బట్టిఏ కార్యకర్త ఏ పార్టీలో ఉంటాడో..? ఏ గుర్తుకు ఓటు వేస్తాడో..? తెలియక విశ్లేషకులు తలపట్టుకుంటున్నారు. ఇనుగుర్తి మండలంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. ఎవర్ని తట్టినా 20వేల మెజార్టీతో గెలుస్తామంటూ ఢంబికాలు పలుకుతున్నారు. ఓటర్లు మాత్రం ఎక్కడా బయటపడే పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిస్థితి గమనిస్తున్న బెట్టింగ్ రాయుళ్లు ఇప్పటి నుంచే పందాలు ప్రారంభించారు. ఎటు చూసినా కాయ్ రాజా కాయ్ అంటున్నారు. ఈ విధంగా ఇనుగుర్తిలో ప్రధాన పార్టీల ప్రచారం నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికల కమిషన్ సిబ్బంది ఎలాంటి ఖర్చు నమోదు చేస్తుందో తెలియాల్సి ఉంది.

రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోందాం

- కాంగ్రెస్ పాలకుర్తి అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి

నవతెలంగాణ-దేవరుప్పుల



రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మకు ఈసారి అవకాశం ఇచ్చి రుణం తీర్చుకోవాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలంలోని మన్‌పహాడ్, గొల్లపల్లి, కామారెడ్డి గూడెం, సీతారాంపురం, కడవెండి గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలతో కలిసి కోలాటాలు ఆడిన యశస్వినితో యువకులు సెల్ఫీలుదిగారు. గొల్లపల్లి గ్రామంలో ఉన్న శ్రీకాంతాచారి విగ్రహానికి, కామారెడ్డి గూడెంలో ఉన్న షేక్ బందగీ స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడక్కడ గ్రామాలలో యశస్విని రెడ్డి సమక్షంలో పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా అత్తమామలు ఎటువంటి రాజకీయ అనుభవం లేకుండానే ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని అన్నారు.

సామాన్యుడికి 'కోడ్' అవస్థలు

- ఎన్నికల నియమావళికి అనుగుణంగా తనిఖీలు
- 50 వేల కన్నా ఎక్కువ తీసుకువెళ్తే సీజ్
- పక్కా ఆధారాలున్నా 24 గంటలు ఆగాల్సిందే
- ఇబ్బంది పడుతున్న ప్రజలు, వ్యాపారులు

నవతెలంగాణ-తొర్రూరు

ఎన్నికల కోడ్ నేపథ్యంలో చేపడుతున్న తనిఖీలతో సామాన్యులు బెంబేలెత్తి పోతున్నారు. వైద్యం, చదువుల కోసం, ఫీజులు, శుభకార్యాలు, వ్యాపార లావాదేవీలతో పాటు ఇతర పనుల కోసం ప్రజలు నగదును తీసుకువెళ్లేందుకు భయపడుతున్నారు. వరంగల్-ఖమ్మం హైవే రహదారిపై తొర్రూరు పట్టణ శివారులో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి వాహన తనిఖీలు చేస్తున్నారు. లక్షకు మించి ఆన్లైన్లో లావాదేవీలు చేసిన సదరు ఖాతాదారుడి గురించి అధికారులు ఆరా తీస్తున్నారు. బ్యాంకు ఖాతాలో డబ్బులు ఉన్నా 50 వేలకు మించి విత్‌డ్రా చేయలేని పరిస్థితి నెలకొంది.

ఆధారాలు ఉన్నా ఆగాల్సిందే...

శుభ ముహూర్తాలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో అవసరమైన ఆభరణాలు బంగారు కొనుగోలు కోసం నగదును తీసుకువెళ్లడం ఇబ్బందికరంగా మారింది. తులం బంగారం కొనాలి అంటే 62 వేలు అవసరం. పెళ్లికి ఐదు తులాల నుండి పది తులాల వరకు బంగారం కొనుగోలు చేయాల్సి ఉంటుంది లక్షల్లో నగదు ను తీసుకువెళ్తే పోలీసులు ఎక్కడ పట్టుకుంటారని ఆందోళన చెందుతున్నారు. 50 వేల కన్నా ఎక్కువ తీసుకువెళ్తే ఆ మొత్తానికి సంబంధించిన వివరాలు అధికారులకు తెలపాలి. లేకుంటే నగదును సీజ్ చేసే అధికారం పోలీసులకు ఉంది. పక్కా ఆధారాలు ఉన్నా 24 గంటలు ఆగాల్సిందే. ఒకవేళ ఆ సమయంలో అధికారులు అందుబాటులో లేకపోతే కష్టాలు తప్పవు. అవసరాల కోసం డబ్బు తీసుకువెళ్తే ఎక్కడ పోలీసులు పట్టుబడతాయోనని సామాన్యులు ఆందోళన చెందుతున్నారు.



ఫైల్ ఫోటో

వణుకుతున్న రియాల్టర్లు...

సామాన్యుడి పరిస్థితి ఇలా ఉంటే ఇక రియాల్టర్లు మరింత జంకుతున్నారు. ప్లాట్ల క్రయవిక్రయాలు జరిపేవ్యాపారులు కఠిన నిబంధనలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం రిజిస్ట్రేషన్ చేసుకునే గడువు వచ్చినవారు గడువు మీరడంతో భూముల్లో ప్లాట్ల విక్రయదారులు డబ్బులు ఇచ్చి రిజిస్ట్రేషన్ చేసుకోండి లేదంటే అదనంగా చెల్లించాల్సి వస్తుందని ఒత్తిడిపెడుతున్నట్లు సమాచారం.ఎలాగైనా డబ్బులను తెచ్చి మీరే మా ఇంటి వద్ద ఇవ్వండి ప్లాట్ బుక్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోండి లేదంటే మీ ఇష్టం అంటున్నట్లు సమాచారం. కొనుగోలుదారులు కూడా లక్షల్లో డబ్బులు తీసుకు వెళ్తే ఎక్కడ పోలీసులు పట్టుకుంటారని నగదు దొరికితే పట్టుకున్న తర్వాత ఏం సమాధానం చెప్పాలని మల్లగుల్లాలు పడుతున్నారు.

2 వేల వాహనాలు తనిఖీ : బి.మన్సూర్, తొర్రూరు చెక్‌పోస్ట్ ఇంచార్జీ

ప్రభుత్వ నిబంధనల మేరకు వాహన తనిఖీలు చేపడుతున్నాం. ఇప్పటి వరకు రెండువేల వాహనాలపైనే తనిఖీలు నిర్వహించాం. నగదు ఏమీ లభించలేదు.

కఠినంగా నిబంధనలు అమలు : వై.సత్యనారాయణ, సీఐ తొర్రూరు

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నిబంధనలను కఠినంగా అమలు చేస్తున్నాం. ఖమ్మం-వరంగల్ హైవేపై రాకపోకలు సాగించే ప్రతి వాహనాన్ని తనిఖీ చేస్తున్నాం. వెంట తీసుకెళ్తున్న డబ్బులకు ఆధారాలు ఉండాలి.ఎన్నికలు ముగిసే వరకు 50 వేలకు మించి డబ్బులు తరలించకపోవడం మంచిది.

అవకాశం ఇవ్వండి.. మీ కష్టసుఖాలు పంచుకుంటా..

- బీజేపీ అభ్యర్థి హుస్సేన్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

నేను స్థానికున్ని అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా మీ కష్టసుఖాలు పంచుకుంటానని మహబూబాబాద్ బీజేపీ అభ్యర్థి జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు. బుధవారం గూడూరు మండలంలోని తీగలవేణి, తాళ్లపాటి తండా, నాయకపల్లి, బొల్లెపల్లి, రాజన్నపల్లి, పొనుగోడు గ్రామాలలో ప్రచారం చేపట్టగాప్రచారంలో ప్రజలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.ఈ సందర్భంగా హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులను నమ్మకండి అని పిలుపు నిచ్చారు. టీఆర్ఎస్ పాలనలో అవినీతిమయమైందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకుఓటు వేసి మరో భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో చల్లూరి వెంకన్న, సమ్మెట సుధాకర్, రాంబాబు, కిరణ్, నితిన్ రెడ్డి పాల్గొన్నారు.



మీనాక్షి నటరాజన్‌ను సన్మానించిన యూత్ నాయకులు

నవతెలంగాణ-గూడూరు



కాంగ్రెస్ అభ్యర్థి మురళీ నాయక్ ప్రచారంలో భాగంగా మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్, మధ్యప్రదేశ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజను విచ్చేసిన సందర్భంగా గూడూరు మండల యూత్ నాయకులు బుడిగ సతీష్ గౌడ్ శాలువాతో సత్కరించారు.అభ్యర్థి మురళి నాయక్ గ్రామంలోకి రాగానే కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో వాయిద్యాల మధ్య, మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు.గడపగడపకువెళ్లి ప్రచారం నిర్వహించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో 36 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పు నం యాకయ్య, సమ్మెట శ్రీను అధిక సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- రెండు లక్షల రుణమాఫీ కాంగ్రెస్ కే సాధ్యం
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి చరిత్రను తిరగరాయాలని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని దర్దేపల్లి, పెద్దతండ కె, కొండాపురం ,హటియ తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 30న జరిగే ఎన్నికల్లో ప్రజలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డిని గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ఇచ్చిన మాట తప్పదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అవకాశం ఇవ్వాలని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు భూమా రంగయ్య, వెంకన్న, యాకయ్య,వీరస్వామిలతో పాటు పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, నాయకులు భూమా రంగయ్య, లావుడియా భాస్కర్‌నాయక్,గాదపాక భాస్కర్,గుగులోతు రామ్ సింగ్ నాయక్, గుగులోతు కిషన్ నాయక్, భూమండ్ల దండయ్య, గడ్డం యాక సోమయ్యతో పాటు కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎలక్ట్రీషన్ కార్మికునికి నివాళి

నవతెలంగాణ-మరిపెడ

మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బొత్తల తండలో బోడ బాలు(ఎలక్ట్రీషన్) కార్మికుడు (45) అనారోగ్యంతో మృతి చెందడంతో వారి మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మరిపెడ మున్సిపాలిటీ చైర్మన్ సింధూర రవి నాయక్, వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు, కౌన్సిలర్ పానుగోతు సుజాత వెంకన్న, మాచర్లస్రవతి భద్రయ్య, పద్మ కొటేష్, కౌసల్య గణేష్, బిఆర్ఎస్ నాయకులు బోడ రాందాస్, బోడ దామోదర్, ఎస్టి సెల్ అధ్యక్షులు బాలాజీనాయక్, శ్రీనివాస్, సురేష్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓట్ ఫ్రమ్ హోం సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ ఇంటి వద్ద నుండే ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఓట్ ఫ్రమ్ హెూమ్ ప్రక్రియ మండలంలో ఈ నెల 21 నుండి 25 వరకు కొనసాగుతుందన్నారు. దివ్యాంగులు, 80 ఏళ్లు పైబడిన వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మండల పరిధిలో మొత్తం 82 మంది ఓట్ ఫ్రమ్ హెూమ్ కోసం ఫారం 12డి ద్వారా దరఖాస్తు చేసుకున్నారని, వీరిలో గత రెండు రోజులుగా 47 మంది ఓట్ ఫ్రమ్ హెూమ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారని పేర్కొన్నారు. ఓటరు ఇంటికి ఎన్నికల సిబ్బంది మొబైల్ వాహనంలో చేరుకుని, ఓటరుకు పోస్టల్ బ్యాలెట్ అందజేస్తారు. అధికారులు నిర్దేశించిన చోట ఓటరు రహస్యంగా తన ఓటు వేసి, బ్యాలెట్ బాక్సులో వేశారు. ఇద్దరు పోలింగ్ అధికారులు, పోలీసు అధికారితోపాటు ఓ వీడియో గ్రాఫర్ సమక్షంలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఓటరు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునే ప్రక్రియంతా వీడియో తీసి, పాలకుర్తి రిటర్నింగ్ అధికారికి పంపించారు.

సోషల్ మీడియాలో కాలయాపన చేయొద్దు

- సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-గంగారం

ప్రస్తుత ప్రపంచంలో యువకులు, విద్యార్థులు నిత్యంసోషల్ మీడియాలో గంటల తరబడి కాలయాపన చేయడం కన్నా పాఠశాల స్థాయి నుంచే నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధనకై శ్రమించాలని విద్యార్థులకు సీబీఐ మాజీ జాయింట్ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ సూచించారు. గంగారం మండలం కోమట్లగూడెం గ్రామ పంచాయతీ యందు జేడీ ఫౌండేషన్ సహకారంతో రెండు లక్షల రూపాయల విలువైన పుస్తకాలను అందించి కాళోజీ గ్రంథాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో రోజూ రెండు గంటల పాటు పుస్తకాలను చదవడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని పేర్కొన్నారు. అంబేద్కర్, అబ్దుల్ కలాం, స్వామి వివేకానంద జీవితాలే ఇందుకు నిదర్శనమన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పుట్టినరోజు వేడుక రోజున తల్లిదండ్రులు కాళోజి గ్రంథాలయానికి ఒక పుస్తకాన్ని డొనేషన్‌గా ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంతం అభివృద్ధికి తనవంతు కృషిని అందించిన సైఫా సురేష్‌కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడి ఫౌండేషన్ కన్వీనర్ పింగిలి కవితా రెడ్డి, శ్రీ కోదండ రామయాల చైర్మన్ సైఫా సురేష్, శ్రీ కోదండ రామాలయం వైద్య కమిటీ చైర్మన్ ప్రతాపని శ్రీకాంత్, కాళోజి పుస్తకాలయ చైర్మన్ పల్లె సురేష్, సైప రామచందర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, మహిళలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని జేడీకి వినతి

గూడూరు : మండలంలోనిపలు ఏజెన్సీ గ్రామాలలో గ్రంథాలయాలు ఏర్పా టు చేయాలని తుడుం దెబ్బ నాయకులు బుధవారం జెడి లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. కాళోజీ పుస్తకాలయం ప్రారంభానికి వచ్చిన జేడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు జేడి లక్ష్మనారాయణను గూడూరు మారుమూల ఏజెన్సీ గ్రామాలైన మట్వాడ, మచ్చర్ల, దామరవంచ, మర్రిమిట్టలో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. స్పందించిన జేడి లక్ష్మీనారాయణ త్వరలోనే గ్రంథాలయాల ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి పడిగ నాగేశ్వరావు, తుడుందెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, తుడుందెబ్బ మండలాధ్యక్షుడు లింగాల కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

గాయకుడు ఆరిపాక రాజేష్‌కు జాతీయ పురస్కారం

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రముఖ భక్తి గేయాల గాయకుడు, సామాజిక సేవకుడు, మానుకోటవాసి ఆరిపాక రాజేష్ మహానంది జాతీయ పురస్కారాన్ని అందుకున్నారు. వివిధ రంగాలలో తమతమ ప్రతిభను కనబరిచిన కళాకారులకు పురస్కారాలను ప్రధానం చేసే కార్యక్రమాన్ని విశ్వకర్మ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాజ గానసభ ప్రాంగణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. గత దశాబ్ద కాలంగా అయ్యప్పస్వామి గాన, భజన రంగంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను రాజేష్‌కు విశ్వకర్మ జాతీయ లెజండరీ పురస్కారం దక్కింది. విశ్వకర్మ సేవా ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ సండూరి బాల బ్రహ్మాచారి, కో-చైర్మెన్ డాక్టర్ మాచవరం గౌరీశంకర్ చేతులమీదుగా మహానంది జాతీయ పురస్కారం-2023ను రాజేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మెన్ సండూరి బాల బ్రహ్మాచారి మాట్లాడుతూ ప్రతిభ కల్గిన కళాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ధ్యేయంగా సంస్థ ఆద్వర్యంలో ప్రతీఏటా జాతీయ లెజండరీ పురస్కారాలను ప్రధానం చేస్తున్నట్లు తెలిపారు. అవార్డు పొందే అర్హత కలిగిన ప్రతిభావంతులను గుర్తించేందుకు సంఘం ఆధ్వర్యంలో ఓ కమిటీని సైతం నియమించడం జరిగిందన్నారు. సంఘం కో-చైర్మెన్ మాచవరం గౌరీశంకర్ మాట్లాడుతూ సమాజంలో కొందరికైనా మార్గదర్శకంగా నిలవాలన్నారు. రాజేష్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, తాను పుట్టిన ప్రాంతానికి గర్వకారణంగా మారాలని ఆకాక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. అవార్డు గ్రహీత రాజేష్ మాట్లాడుతూ విశ్వకర్మ సేవా ట్రస్ట్ నిర్వాహకులు అందించిన మహానందిమహానంది జాతీయ పురస్కారంతో తన బాధ్యత మరింతగా పెరిగిందన్నారు. ఈ ప్రోత్సాహంతో మరింత ఉత్సాహంగా తన విధిని నిభద్ధతగా నిర్వహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ బాధ్యులు మానేపల్లి నర్సింహాచారి, డాక్టర్ ఎన్. మల్లికార్జున శర్మ, బి.రామయ్య, ఆరిపాక రాజేశ్వరి, విజయలక్ష్మీ, చిన్నారులు జాగృతి, భవిష్య పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-దేవరుప్పుల

మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఏడెల్లి సునీత, చులువేరు శ్రవణ్ కుమార్ అనారోగ్య కారణాలతో ఇటీవల మరణించగా బుధవారం బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు భాదిత కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేసి ఆర్థిక సహాయంగా ఐదు వేల రూపాయలను గ్రామ ముఖ్య నాయకులతో కలిసి అ కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బజ్జూరి అశోక్, ఏఎంసి వైస్ చైర్మన్ అనంతోజు కృష్ణమూర్తి, పీఏసీఎస్ డైరెక్టర్ ఇరుకుల సతీష్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరాజు, వంగాల యాకయ్య, వంగాల చిరంజీవి ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలనను ప్రారదోలండి

- తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టండి
- మీనాక్షి నటరాజ్

నవతెలంగాణ-గూడూరు

రాష్ట్రంలో అవినీతి పాలనను ప్రారలదోలండని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు పట్టం కట్టండి, ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్చార్జి, మధ్యప్రదేశ్ మాజీ ఎంపీ మీనాక్షి నటరాజ్ అన్నారు. బుధవారం గూడూరు మండలంల బొద్దుగొండ, దామరవంచా, చక్రుతండా, ఏపూర్, బ్రాహ్మణపల్లి, గూడూరు, పొనుగోడు, పడమటి తండా, చిర్రకుంట తండా, రాములు తండా, గ్రామాలలో మహబూబాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్ ప్రచార సరళి కొనసాగింది. ఈ సందర్భంగా హాజరైన పార్లమెంట్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ తప్పక ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, రానున్నది ఇందిరమ్మ రాజ్యమని పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన పారదోలే అందుకు అందరూ కంకణ బదులు కావాలని ప్రజలకు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో గత పదిసంవత్సరాలలో అవినీతి పేరుకుపోయి కుటుంబ పరిపాలన కొనసాగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మహిళలకు లబ్ధి కూల్చే విధంగా ఆరు ఆరోగ్యారెంటీలను తీసుకోవచ్చామన్నారు. కాంగ్రెస్ అదికారంలోకి రాగానే తప్పక వెంటనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు.మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళి నాయక్‌ను హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. గూడూరులో బుధవారం రాత్రి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలను ఉద్దేశించి ముఖ్య నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, టిపిసిసి ఉపాధ్యక్షులు వేం నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మురళి నాయక్, చల్లలింగారెడ్డి, సీనియర్ నాయకులు ఏపూరి రవీందర్ రెడ్డి, మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, గూడూర్ కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జ్ చిట్టి వెంకన్న, వాంకుడు కొమ్మాలు,వేం శ్రీనివాస్ రెడ్డి, మోహన్ల, బుడిగే సతీష్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, చంటి స్వామి, స్థానిక నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు

నవతెలంగాణ-గార్ల

బాలల హక్కులను రక్షించడానికి సమాజంలో ప్రతి ఒక్కరు సహకరించాలని, బాలల హక్కులకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు చేపడతామని ఎస్సై బానోత్ వెంకన్న అన్నారు. మండల కేంద్రంలో బిఎస్ఎస్ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో బాలల హక్కులు సమస్యలు-వాటి పరిష్కార మార్గాలు అనే అంశాలపై మండలంలోని వివిధ పాఠశాలల చైల్డ్ క్లబ్స్ ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై బానోత్ వెంకన్న మాట్లాడుతూ బాలలకు ఎదురైనా సమస్యలను 100 కానీ 1098 గాని సమాచారం ఇస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా ఎఫ్ఎం సాంఘిక సేవ సంస్థ కోఆర్డినేట్ కరుణ, ఎర్ర శ్రీకాంత్ వ్యవహరించి బాలల హక్కులు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన చైల్డ్ క్లబ్ ప్రతినిధులు, బాలబాలికలు, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ
12
హనుమకొండ
గురువారం నవంబర్ 23, 2023 www.navatelangana.com

ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి జయశంకర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈనెల 24న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి గెలుపు కోరుతూ నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభకు వేల సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చి జయప్రదం చేయాలని పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్‌రెడ్డి, ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రామిశెట్టి లతా లక్ష్మారెడ్డి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉ ప సర్పంచ్ సుమన్, గాజే రాజేందర్, శ్రీను, దుంపల మహేందర్ రెడ్డి, కూతాటి రమేష్, మోహన్, పాపయ్య, సుదర్శన్, సుమన్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వినియోగంతో ఆరోగ్య సమస్యలు



నవతెలంగాణ-శాయంపేట

పొగాకు వినియోగం ద్వారా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తలెత్తుతా యని సీహెచ్‌స వైద్యాధికారి డాక్టర్ఎన్.సాయికృష్ణ అన్నారు. మండలంలోని మాందారిపేట శివారులోని కేజీబీవీలో బుధవారం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంపై డీఎంహెచ్ఓ కార్యాలయం, అసంక్రమిత వ్యాధుల సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సాయికృష్ణ మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తులైన బీడీ, సిగరెట్ గు ట్కాలు వినియోగించడం వల్ల ఊపిరితిత్తులు దెబ్బ తినడమేకాక క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధుల బారినపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మాధవి, సిహెచ్ఓ విద్యాసాగర్, హెల్త్ సూపర్వైజర్ రామచందర్, సోషల్ వర్కర్ నరేష్, సుగుణ, నిర్మల,చలపతి, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లు పూర్తి చేయాలి

- జిల్లా నోడల్ అధికారి విజయభాస్కర్



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగను న్న సార్వత్రిక ఎన్నికల నేప థ్యంలో మండల పరిధిలోని గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్ల వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి, భూపాలపల్లి జిల్లా ఎన్నికల నోడల్ అధికారి విజయభాస్కర్ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం సమావేశంమందిరంలో బుధవారం ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులకు, ఎన్నికల సిబ్బందికి అవగాహన సమావేశం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల విధులకు వచ్చే పోలింగ్ సిబ్బందికి ఈనెల 29, 30న మౌలిక సదుపాయాలు కల్పించాల న్నారు.

పోలింగ్ కేంద్రాల వద్ద పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, ఫ్యాన్లు, కుర్చీలు, టేబుల్స్, త్రాగు నీరుతో పాటుసబ్బులు, హ్యాండ్ వాష్, బకెట్, మగ్గు, నీటివసతి, టీ,స్నాక్స్, టిఫిన్స్, భోజన వసతి ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికలు పూర్తి అయ్యేంత వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

పనిచేసే నాయకుడిని ఎన్నుకోవాలి : డీవైఎఫ్ఐ



నవతెలంగాణ-శాయంపేట

ఈనెల 30న జరగను న్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు ను వినియోగించు కొని పని చేసే నాయకులను ఎన్నుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా స హాయ కార్యదర్శి మంద సురేష్ అన్నారు. మండలం లోని పెద్దకోడపాకలో బుధవారం ఆయన యువకులకు ఓటు హక్కు ప్రా ముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శా యంపేట మండలానికి 108 అంబులెన్స్ కేటాయించని గండ్ర దంప తులకు ఓటు అడిగే హక్కు లేదన్నారు. పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలు అందజేశారని, సామాన్య ప్రజలకు లబ్ధి చేకూరలేదన్నారు. మండల కేంద్రంలో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించలేదని, సైడ్ డ్రైనేజీ నిర్మించలేదని మండిపడ్డారు. భారీ వర్షాలకు గోడకూలి ముగ్గురు వ్యక్తులు మరణించగా బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోలేదన్నారు. సమస్యలను ప్రశ్నించిన వి ద్యార్థి సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేస్తూ ప్రశ్నించే గొం తుకలను నొక్కుతున్నారని అన్నారు. మండల ప్రజలందరూ సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యలను తీర్చే నాయకులను ఎన్నుకోవాలని సురేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శిరీష వర్గంపై దాడి సిగ్గుచేటు



నవతెలంగాణ-శాయంపేట

మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ స్వతంత్ర అభ్యర్థి కర్నె బర్రెలక్కపై దాడి చేయడం సిగ్గుచేటని బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల గడుస్తున్నప్పటికీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, ఉద్యోగ నోటిఫికేషన్ లు ఇవ్వకుండా కాలయాపన చేస్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం ను గద్దె దించడానికి, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి చట్టసభల్లోకి వెళ్లాలని ముందుకు వచ్చిన బర్రెలక్క, ఆమె వర్గం ప్రచారం చేస్తుండగా గుర్తుతెలియని దుండగులు దాడి చేయడం ముమ్మాటికి అప్రజాస్వామికమని అన్నారు. కర్నె బర్రెలక్కకు ప్రజల్లో ఉన్న ఆదరణను ఓర్వలేక దేశవ్యాప్తంగా ఆమె గెలుపు కోసం ప్రచారం కోసం వస్తున్న విద్యార్థి నిరుద్యోగులు, వివిధ ప్రజాసంఘాలను చూసి ఓర్వలేని రాజకీయ దుర్మార్గులు బర్రెలక్కపై దాడి చేయడం దుర్మార్గమని వాపోయారు. ఒక దళిత మహిళ నిరుద్యోగురాలు ప్రస్తుత ప్రభుత్వాలపై విసుగుచెంది, నేను రాజకీయాలుఎందుకు చేయవద్దని సంకల్పంతో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కర్నె బర్రెలక్కపై దాడి చేసిన దుండగులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బర్రెలక్కకు రక్షణ కల్పించాలని ఎలక్షన్ కమిషన్‌ను, పోలీస్ శాఖను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, కార్తీక్, అఖిల్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన సిరి



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలిక పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జె.సిరి రాష్ట్రస్థాయి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి తెలిపారు. ఈనెల 19,20న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పదో తరగతి చదువుతున్న నవ్య శ్రీ, దివ్యశ్రీ, 9వ తరగతి చదువుతున్న కష్ణవేణి, సిరి, రజిత లు పాల్గొన్నారు. సిరిలోని ప్రతిభను గుర్తించి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక చేసినట్లు క్రీడల కోచ్ ప్రకటించారు. సిరిని పాఠశాల ప్రిన్సిపాల్ సుభాషిని దేవి, వైస్ ప్రిన్సిపాల్ వసంత, పిఈటి అమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

సేవకుడిగా పనిచేస్తా... ఆశీర్వదించి గెలిపించండి

- మీట్ ది ప్రెస్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హనుమకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఒక సేవకుడిలా పని చేస్తానని ప్రజలు ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ కోరారు. బుధవారం వరంగల్ ప్రెస్ క్లబ్ లో మీట్ ది ప్రెస్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడు తూ గత 30 సంవత్సరాలుగా ప్రజలతో మమేకమై రాజకీ యాల్లో వుంటున్నానని ఇన్ని సంవత్సరాలు రాజకీయాల్లో కొనసాగడానికి మీడియా మిత్రులు కూడా పూర్తిగా సహకరిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం టీఆర్ఎస్ లోకి వచ్చానని మొదటిసారి కార్పొరేటర్ గా 37 వ డివిజన్ పోటీచేసి గెలుపొందానని అప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని అప్పటినుండే ప్రజాసమస్యలపై పోరాడుతున్నానని అన్నారు.అనంతరం వరంగల్ నగర పార్టీ అధ్యక్షునిగా కెసిఆర్ నియమించారని అప్పుడు కూడా పార్టీ అభివద్ధి కోసం అహర్నిశలు కషి చేసి పార్టీని బలోపేతం చేశానని అన్నారు. నా పని విధానాన్ని గుర్తించి కెసిఆర్ టీఆర్ఎస్ అభ్యర్థిగా 2009 లో టికెట్ ఇచ్చి పోటీచేసే అవకాశం కల్పించారని అప్పుడు హనుమకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేసి నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందానని అన్నారు. నాటినుండి నేటి వరకు పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తూనే ఉన్నారని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గ ప్రజలను గులాబీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నానని అన్నారు.

స్వరాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించాను..

తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కేసీఆర్ సూచన మేరకు ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించానని ప్రజలు ఎప్పుడు రాజీనామా చేయాలంటే వెంటనే రాజీనామా చేశానని విపక్షాలు మాత్రం రాజీనామాలు చేయమంటే విదేశాలకు పారిపోయారని గుర్తు చేశారు. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అధికార పార్టీ నేతలు ఎన్ని ఒత్తిళ్ల చేసినా పార్టీ వీడలేదని అన్నారు. అప్పటి ఉద్యమంలో మహబూబాబాద్ సంఘటనలో కీలక పాత్ర పోషించిన విషయం అందరికి తెలిసిందే అని అన్నారు.అప్పటినుండి ఇప్పటివరకు గత మూడు పర్యాయాలు ఎమ్మెల్యే గా గెలిపించిన పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కూడా ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మీడియా మిత్రుల సహకారం కూడా మరువలేనిది

నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో మీడియా మిత్రుల సహకారం కూడా మరువలేనిదని వారి సలహాలు సూచనలు కూడ పాటిస్తానని అన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలలో కూడా మీడియా సేవ గొప్పదని మిషన్ కాకతీయ పథకంలో కూడా జర్నలిస్టులు స్వయంగా కొన్ని చెరువులు దత్తత తీసుకోవడం కూడ మరువలేదని అన్నారు.

ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే వున్నాను ....

నా రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని ఇంతవరకు విహారయాత్రలకు తీర్థయాత్రలకు కూడా వెళ్లలేదని కష్టాల్లో సుఖాల్లో నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉన్నానని అన్నారు.కరోనా సమయంలో కూడా నేను ఇంట్లో లేనని ప్రాణాలకు తెగించి కరోనా సోకిన వారిని రక్షించానని అన్నారు.మున్సిపల్ సిబ్బంది 46 వేల కుటుంబాలకు రెండు నెలలకు సరిపడే నిత్యావసర సరుకుల పంపిణీ చేశానని అన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఎఆపద వచ్చినా అండగా ఉంటానని నియోజకవర్గ ప్రజలందరూ నా కుటుంబ సభ్యులే అని అన్నారు.

జర్నలిస్టులకు ప్లాట్ల పంపిణీ బాధ్యత సొసైటీలదే...

వేరే నియోజకవర్గాల్లో జర్నలిస్టులకు ఆయా ఎమ్మెల్యేలు ప్లాట్లు పంపిణీ చేశారని ఇక్కడ మాత్రం ఎందుకు చేయలేదనే ప్రశ్నకు సమాధానంగా ఇక్కడ కూడా జర్నలిస్టులకు పంపిణీ చేసేందుకు స్థలాలు చూపెట్టమని ఇక్కడ ఉన్న రెండు జర్నలిస్ట్ సొసైటీలే వాటిని పంపిణీ చేయాలన్నారు. ఎన్నికల అనంతరం డబుల్ బెడ్ రూమ్ లు పంపిణీ పూర్తయినా డబుల్ బెడ్ రూములు పంపిణీ చేయలేదని అడిగిన ప్రశ్నకు సమాధానంగా డబుల్ బెడ్ రూములు పూర్తయిన మాట నిజమేనని అందులో కొన్ని లోపాలు ఉన్నాయని మీ పత్రికలో రాసాయని అవన్నీ సవరించి ఎన్నికల అనంతరం పంపిణీ చేస్తామని అన్నారు. యువకులకు ఉద్యోగాల గురించి ప్రస్తావించగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 2 లక్షలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని వరంగల్ లో ఏర్పాటు చేసిన ఐటీ హబ్ ద్వారా కొన్ని వేల మందికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించామని ఈసారి మళ్లీ అవకాశం ఇస్తే జిల్లాకు మరికొన్ని ఐటి కంపెనీలు తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

నియోజకవర్గ ప్రజలు మళ్ళీ ఆశీర్వదించి గెలిపిస్తే కేంద్రం ప్రకటించిన విభజన హామీలు కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు పరిశ్రమ తదితర అంశాలపై కషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టివి.రాజుగౌడ్, టి యు డబ్ల్యూ జే జిల్లా అధ్యక్షులు మస్కపురి సుధాకర్, పియుడబ్ల్యూజేఐజేయు జిల్లా అధ్యక్షులు,గడ్డం రాజిరెడ్డి , వివిధ పత్రికల స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

వరంగల్ పశ్చిమలో బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం

- అపార్ట్‌మెంట్ ప్రచారంలో దాస్యంకు మద్దతు తెలుపుతున్న ప్రజలు
- ట్రై సిటీస్ అపార్ట్‌మెంట్స్ ఓనర్ వెల్ఫేర్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న అపార్ట్‌మెంట్స్ ప్రజల మద్దతు స్థానిక ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ఉందని ట్రై సిటీస్ అపార్ట్‌మెంట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అధ్యక్షుడు రెంటాల కేశవరెడ్డి తెలిపారు. బుధవారం అలంకార్ ఎక్సైజ్ కాలనీ అపార్ట్‌మెంట్స్ లో వినయ్ భాస్కర్ గెలుపు కోసం ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రెంటాల కేశవరెడ్డి మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో అభివద్ధి సంక్షేమం ఎంతో ప్రగతి సాధించిందని గత కాంగ్రెస్ హయాంలో చేయని అభివద్ధి పనులు, విద్యా, ఉద్యోగం, వైద్యం వంటి కార్యక్రమాలను ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ నిర్విరామంగా ప్రజల కష్టాలను గుర్తించి వారి వెన్నంటే ఉన్న నాయకుడని అన్నారు. అపార్ట్‌మెంట్‌లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించిన నాయకుడు వినయ్ భాస్కర్ అని తెలిపారు. అపార్ట్మెంట్లలో సందర్శించి రజక వత్తిదారులను ప్రచారంలో నిమగ్నం చేసి వారికి అన్నివేళలా అండగా ఉంటామని ఆయన తెలిపారు. ట్రై సిటీస్ అపార్ట్మెంట్ అసోసియేషన్ పూర్తి మద్దతు తెలుపుతూ భారీ మెజారిటీతో గెలిపిస్తామని రెంటాల కేశవరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజనీదేవి, జాయింట్ సెక్రటరీ కొమరవెల్లి శ్రీనివాస్, రఘాంతం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడియం గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలి



నవతెలంగాణ-ధర్మసాగర్

కడియం శ్రీహరి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎలుకుర్తి గ్రామ సర్పంచ్ మాదాసి అరుణ యాదగిరి పిలుపునిచ్చారు. మండలంలోని ఎలుకుర్తి గ్రామంలో ఎస్సీ కులసంఘం సంఘం అధ్యక్షులు కొలిపాక స్వామి ఆధ్వర్యంలో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ మాదాసి అరుణ యాదగిరి మాట్లాడుతూ ఎస్సీలు అందరూ కాంగ్రెస్ పార్టీకే మద్దతూ ఇస్తూ ఏకగ్రీవ తీర్మానమని పత్రికలో వచ్చిన వార్త అంతా బూటకం వార్త అని కొట్టి పడేశారు. ఎలుకుర్తి గ్రామ మాదిగ కులస్తులు మెజార్టీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ కడియం శ్రీహరి గెలుపు కోరుతూ 75శాతం మద్దతు కడియం శ్రీహరికోసం కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తామని మాదిగ కుల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామ ఎస్సీ కుల సంఘం అధ్యక్షులు కొలిపాక స్వామి వారు చేసిన ఏకగ్రీవ తీర్మానాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుకుర్తి గ్రామ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక సురేష్, గ్రామ ఎస్సీ కుల సంఘం పెద్దమనుషులు మాజీ ఎంపిటిసి, మాజీ సర్పంచ్ జోగు శేఖర్, కొలిపాక మైసయ్య, కొలిపాక కొమురయ్య, ఇంద్ర ప్రభాకర్, మేడి రాజు, సంద్ర శేఖర్, కొలిపాక నరసయ్య, వస్కుల రమేష్, కనకం జాన్, కొలిపాక మహేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కడియం శ్రీహరి అభిమానులు, మహిళలు తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నవతెలంగాణ-హసన్‌పర్తి

విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మంగళవారం పెంబర్తిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలంలోని పెంబర్తికి చెందిన సన్నచిన్నకారు రైతు కొయ్యడ ఐలయ్య వ్యవసాయం చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో ఎప్పటిలాగే మంగళవారం పెంబర్తి శివారు పింగిళి ఇంద్రసేనారెడ్డి వ్యవసాయ భూమిలో ఎద్దులను మేపుతున్న క్ర మంలో ప్రమాదావశాత్తు ఎద్దు విద్యుత్ షాక్ గురై అక్కడే మృతి చెందింది. ఎద్దు మృతితో రైతుకు సుమారు రూ.1లక్ష వరకు నష్టం జరిగిందని ప్రభుత్వం రైతు కుటుంబానికి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని తోటి రైతులు కోరుతున్నారు.

యువత ఓటు హక్కును నియోగించుకోవాలి



నవతెలంగాణ-మట్టెవాడ

18 ఏళ్లు నిండి ఓటరుగా పేరు నమోదు చేసుకొని ప్రతి ఒక్క యువత ఓటు హక్కును తప్ప నిసరిగా సద్వినియోగం చేసుకో వాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్య లక్ష్మి యువతను కోరారు. యువత ఓటుహక్కును వినియోగించు కావాలని కోరుతూ స్వీప్ నేతత్వంలో తాళ్ళ పద్మావతి ఫార్మసీ కళాశాల విద్యార్థులతో బుధవారం ఏర్పాటు చేసిన భారీ ర్యాలీని స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి ప్రారంభించారు. విద్యార్థులు కళాశాల నుండి ఉర్సుగుట్ట వరకు ప్రజలకు ఓటు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కళాశాల చైర్మెన్ తాళ్ళ మల్లేశం, చైర్మెన్ తాళ్ళ వరుణ్, ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

ఎస్సారెస్పీ కెనాల్‌లోకి మురుగునీటి విడుదల

- విద్యా సంస్థల యాజమాన్యాల పద్ధతి ఇదేనా
- నిలదీస్తున్న దత్తాత్రేయ కాలనీ వాసులు
- కెనాల్‌లో మురుగునీటి పరిశీలిస్తున్న ఐబీ ఏఈ శ్రీనివాస్
- కేసుల నమోదుకు రంగం సిద్ధం



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టు గుట్ట క్రాసు రోడ్డులో విద్యా సంస్థలు దుర్మార్గంగా వ్యవహరి స్తున్నాయని దత్తాత్రేయ కాలనీ వాసులు వాపోతున్నారు. విద్యా సంస్థల నుంచి విడుదలయ్యే మురుగునీటి కాలువను ఎస్సారెస్పీ కాలువలోకి విడుదల చేయడంపై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. సమాజానికి ఆదర్శంగా ఉండేవిధంగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన విద్యా సంస్థల యాజమాన్యాల వ్యవహారంపై కాలనీవాసులు చీత్కరిస్తున్నారు. ఛీ.. ఛీ.. ఇంత దుర్మార్గమా అని కాలనీవాసులు ముక్కున వేలేసుకుంటున్నారు.

ఈ విషయంపై కాలనీవాసులు ఐబీ ఏఈ శ్రీనివాస్‌కు ఫిర్యాదు చేయగా తక్షణమే స్పందించి విద్యా సంస్థల నుంచి విడుదలయ్యే మురుగునీరు చేరే ఎస్సారెస్పీ కాలువను పరిశీలించారు. తక్షణమే విద్యా సంస్థల యాజమాన్యాలపై కేసులు నమోదు చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఐబీ ఏఈ శ్రీనివాస్ వెల్లడించారు.

బాధిత కుటుంబానికి ఉపసర్పంచ్ చేయూత



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన షేక్ నాగూర్ వలి మాందారిపేట స్టేజి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించాడు. బాధిత కుటుంబా న్ని బుధవారం శాయంపేట ఎంపీటీసీ ధైనంపల్లి జమున, ఉప సర్పంచ్ ధైనంపల్లి సుమన్ సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి బియ్యం అందించారు. వారి వెంట కోల కిషన్, గొట్టిముక్కల చక్రపాణి, ధైనంపల్లి రాజు, నాయకులు మోహన్, కరణ్ బాబు, పాపయ్య పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

నవతెలంగాణ-శాయంపేట

సీఎం కేసీఆర్ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి అన్నారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ బుధవారం స్థానిక సర్పంచ్ పోతూ సుమలత రమణారెడ్డితో కలిసి ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మకంటి సాంబయ్య, ఉపసర్పంచ్ సురేష్, గ్రామశాఖ అధ్యక్షుడు భూషబోయిన సురేష్, మాజీ ఎంపిటిసి బొమ్మకంటి ఆనందం, నాయకులు సంపత్, పోశాలు, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

ఐకమత్యంతో నాగరాజును గెలిపించుకుందాం

నవతెలంగాణ-ఐనవోలు

మందకృష్ణ మాదిగ మాటలను నమ్మి బిజెపి, బీఆర్ఎస్‌లకు ఓటు వేయవద్దని దళితులం ఐక్యంగా ఉండి కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజును గెలిపించుకుందామని తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పసుల రామ్మూర్తి పిలుపునిచ్చారు. వర్ధన్నపేట నియోజకవర్గంలోని సింగారంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ వర్ధన్నపేట అభ్యర్థి కేఆర్.నాగరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించగా కేఆర్.నాగరాజుకు మద్దతుగా మాల మహానాడు ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉసిల్ల కుమార్, ఉసిల్ల మహేందర్, మన్నే హరీష్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

దాస్యంకు జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-హన్మకొండ

చీఫ్‌వీప్ దాస్యం వినయ్ భాస్కర్ జన్మదినం సందర్భంగా గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ల రాజు, మాజీ కార్పొరేటర్ శివశంకర్ ఆధ్వర్యంలో వరంగల్ లోని భద్రకాళి అమ్మ దేవాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజరాజేశ్వరి ఆటో యూనియన్ అధ్యక్షులు వేల్పుల సాంబమూర్తి, మాజీ డివిజన్ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్, డివిజన్ ముఖ్య నాయకులు, డివిజన్ బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

దాస్యంను కలిసిన పెరుకాని శ్రీధర్....



దాస్యం వినయభాస్కర్ పుట్టిన రోజు సందర్భంగా క్యాంపు కార్యాలయంలో శలువా కప్పి పూల మొక్కతో సత్కరించి జరుగబోయే ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలుస్తారాని పెరుకాని శ్రీధర్‌రావు కోరారు.

వేయిస్తంభాల ఆలయంలో ప్రత్యేక పూజలు



రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు, బీఆర్ఎస్ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయభాస్కర్ పుట్టినరోజు సందర్భంగా బుదవారం బిఆర్ఎస్ నాయకులు పులి రజనీకాంత్, చాగంటి రమేష్, రుద్రోజ్ సంపత్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని పుణ్యక్షేత్రం వేయిస్తంభాల దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు భారీ మెజార్టీ తో గెలవాలని రాబోవు పుట్టినరోజు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా జరుపుకోవాలని ప్రత్యేక ప్రార్థన చేశారు. దేవాలయానికి వచ్చిన భక్తులకు పండ్లు పంపిణీ చేశారు.

నిబద్ధతతో పోస్టల్ బ్యాలెట్‌ల పరిశీలన: ఆర్‌ఓ షేక్ రిజ్వాన్ భాషా

నవతెలంగాణ-వరంగల్



నిబద్ధతతో ముద్రించిన పోస్టల్ బ్యాలెట్ లను పరిశీలించాలని వరంగల్ (తూర్పు) రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో వరంగల్ (తూర్పు)106-నియోజక వర్గానికి చెందిన పోస్టల్ బ్యాలెట్ వెరిఫికేషన్ ప్రక్రియను ఆర్ ఓ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒరిజినల్ బ్యాలెట్ పేపర్ల వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని, ఏమైన ముద్రణ అచ్చులో తప్పులుంటే వెంటనే సమాచారం అందజేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు రిటర్నింగ్ అధికారి అనిసుర్ రషీద్, డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడ్డి ,పర్యవేక్షకులు ఆనంద్, హాబీబ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి



చౌటపల్లి ఎంపీటీసీ మట్టపల్లి లావణ్యప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో చౌటపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘంలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు 30 మంది సభ్యులు ఆసంఘం అధ్యక్షుడు తోట రాజు ఆధ్వర్యంలో బుధవారం వర్ధన్నపేట బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి ఆరూరి రమేష్ సమక్షంలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో చౌటపల్లి సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు నారాయణపురం సర్పంచ్ రామ్మోహన్, మత్స్య పారిశ్రామిక శాఖ డైరెక్టర్ అల్లాడి నర్సయ్య, మెపా వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల రాజు, గోపనపల్లి ఉపసర్పంచ్ సూర అశోక్ తదితరులు పాల్గొన్నారు.



100 రోజుల్లోనే గ్యారెంటీ పథకాల అమలు

నవతెలంగాణ-శాయంపేట

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాల పట్ల ప్రజల్లో విశ్వాసం నెలకొందని, అధికారం చేపట్టిన 100 రోజుల్లో గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని మాజీ ఎంపీపీ, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణ రావు గెలుపు కోరుతూ కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మారపల్లి కట్టయ్య రాజేందర్, రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, బాసాని లక్ష్మీనారాయణ, సదాశివుడు, రవి, మార్కండేయ, రఫీ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-వేలేరు

హనుమకొండ జిల్లా, వేలేరు మండలం, మల్లి కుదుర్ల గ్రామంలో కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలతో గడపగడపకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్కు ఓటు వేసి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభ్యర్థి సింగపురం ఇంద్రకే ఓటు వేసి గెలిపించాలని మల్లి కుదుర్లలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రచారం చేశారు. కార్యక్రమంలో మల్లికుదుర్ల కాంగ్రెస్ అధ్యక్షుడు కమ్మ గోని ప్రభాకర్, కత్తి సుధాకర్, గిరిబాబు, కొచ్చెర్ల ప్రవీణ్, కుంట భీమయ్య, తెల శ్రీకాంత్, బొజ్జ ప్రవీణ్, బొజ్జ అశోక్, యాదగిరి, బట్టు సాగర్, ఎండీ.షుకుర్, అంజయ్య, మహేందర్ తదితర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని రాయపర్తిలో ఆంజనేయ, నడికూడలో రుద్రమదేవి మహిళా మహిళా సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏవో శ్రీనివాస్, ఏపీఎం రమాదేవిలు మాట్లాడుతూ రైతులు అహర్నిశలు కష్టపడి పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. మొదటి రకం వరి ధాన్యానికి రూ.2203, రెండవ రకానికి రూ. 2183 చొప్పున ప్రభుత్వమే నేరుగా రైతుల ఖాతాలో వేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగుణంగా పంటలు వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి రాజు, వివో ఏ ప్రియాంక భాగ్యలక్ష్మి, వనజ, అనసూయ, అనిత, నడికూడ రుద్రమదేవి మహిళా సమైక్య సంఘం సీసీ జన్ను కుమారస్వామి, స్రవంతి, సంధ్య, లక్ష్మి, కావ్య. రైతులు పాల్గొన్నారు.



16 డివిజన్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-గీసుకొండ

వరంగల్ మహానగర పరిధిలోని 16వ డివిజన్ నాయకులు గోదాసి చిన్నితో పాటుగా 300 పైగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని టిఆర్ఎస్‌లోకి చేరారు, పార్టీలో చేరిన వారిలో గోదాసి వీరేశం, శివ, పవన్, అనిల్, సునీల్, కోటయ్య, మల్లేశం, శ్రీరామ్ పూర్ణచందర్, కష్ణ, రియాజ్, జానీ శేఖర్, విష్ణు, హేమలత, ఇందిరా తిరుపతి, సత్యనారాయణ, రాధాకష్ణ, విష్ణు, శ్రీరామ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాలలో బిజెపి, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు చూసి ప్రజలలో బిఆర్ఎస్ ఆదరణ చూసి పార్టీలో చేరుతున్నారన్నారు, కాళీ ప్రసాద్ పరకాలలో మొత్తానికే ఖాళీ అయ్యారని ఎద్దేవ చేశారు, పార్టీ మారిన ప్రతి వ్యక్తికి టిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు, పరకాలలో తెలంగాణ ద్రోహుల అడ్రస్ గల్లంతాడం ఖాయమని ప్రజలే వారికి గుణపాఠం చెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఎనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేటర్ మని షా-శివకుమార్, గోలి రాజయ్య, కొమ్ముల కిషోర్, పిట్టల రాజు, నాసం మల్లేశం, బొల్లం రాజయ్య, గంగుల నాగరాజు, మెట్టు రాజు తది తరులు పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ - పర్వతగిరి

ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా వర్ధన్నపేట బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోసం బుధవారం మండలం లోని ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలం లోని చింతనెక్కొండలో లక్ష మెజార్టీయే లక్ష్యంగా ప్రచారం ఇంటింటికీ వెళ్లి బీ ఆర్ ఎస్ సంక్షేమ పథకాల అమలు పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దుగ్యాల కోటేశ్వర రావు, జీడి గట్టయ్య, మాజీ ఎంపిటిసి యాలాద్రి, నరేష్, నూనె రాజు, సుధాకర్,పసునూటి రాజు తదితరులు పాల్గొన్నా రు. అలాగే మండల కేంద్రం లో స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు ఆధ్వర్యంలో గడప గడపకు వెళ్లి జోరుగా ప్రచారం నిర్వహించారు.మండలంలోని అన్నారం షరీఫ్‌లో జల్లెడ సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జడల కృష్ణమధన్ మోహన్,బుర్ర యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాం.. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం..

నవతెలంగాణ-మట్టెవాడ



ఈనెల 30న జరగబోవు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్, బిజెపిలను ఓడించాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజెపి,ఎంఐఎం మతోన్మాద ఫాసిస్టులను ఓడించాలని కోరుతూ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆధ్వర్యంలో బుధవారం వరంగల్ రైల్వే స్టేషన్ లో కరపత్రాలను ఆవిష్కరించి ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద ఫాసిస్టు పార్టీలు అయిన బిజెపి, బిఆర్ఎస్, ఎంఐఎంలు అధికారం కోసం అమలు కాని వాగ్దానాలు చేస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధమును ప్రయోగిస్తూ ఉపా లాంటి కేసులు పెట్టి ప్రజాసంఘాల నాయకులను వేధిస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో స్వపరిపాలన అంటూ కుటుంబ పాలన, కుల, పాలన కొనసాగు తున్నదని ఆదివాసులు, నిరుద్యోగులు, రైతులు ,కష్టాలు అనుభవిస్తున్నారని కేజీ టు పీజీ విద్య, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు, దళిత బంధు అన్ని అటకెక్కించి నిత్యావసర సరుకులు ధరలు మాత్రం పెంచుతున్నారని ధ్వజమెత్తారు. విద్య, వైద్యం, ప్రైవేటుపరమైందని కాళీ పోస్టుల భర్తీ ఆగిపోయిందని సంఘటిత అసంఘటిత రంగాల కార్మిక వర్గానికి ఉండే హక్కులు హరించబడుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భూమి, ఖనిజ, సహజ సంపదలు విచ్చలవిడి దోపిడీకి ఆక్రమణలకు గురవుతున్నదని కెసిఆర్ ప్రభుత్వంలో అవినీతికి అదుపు లేకుండా పోయిందని కాళేశ్వరం ప్రాజెక్టు దీనికి ఉదాహరణ ప్రజలకు తెలియజేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రభుత్వ ఆస్తులను అస్రితులకు కారు చావుగా అమ్ముతున్నదని ,ఫెడరల్ వ్యవస్థను ధ్వంసం చేస్తున్నదని, కుల వ్యవస్థను కాపాడే సనాతన ధర్మాన్ని అమలు చేస్తుందని వారు విమర్శించారు. బిజెపి పదేళ్ల పాలన కార్పొరేట్ అనుకూల ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసిందని వారు అన్నారు. ఈకరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో బి రమాదేవి, జనగాం కుమారస్వామి, బాసిరెడ్డి, కాంపల్లి ప్రవీణ్, గద్దల సంజీవ, మైదం శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలంలోని అప్పల్‌రావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాల నిర్మూలన పైన బాలబాలికలకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ఇంచార్జి హెచ్ఎం బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలను నిర్మూలించడానికి ప్రతీ ఒక్కరు తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అక్రమ రవాణా అనేది చాలా హేయమైన, క్రూరమైన చర్యన్నారు. అపరిచిత వ్యక్తుల ఆకర్షణీయమైన మాయ మాటల, వారి ప్రలోభాల వలలో పడకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. చిన్నారి బాలికలకు బాల్య వివాహ ప్రయత్నాలను వ్యతిరేకించి, నిర్మూలన కొరకు పాటుపడాలని కోరారు. ఎఫ్ఎంఎం సొసైటీ ఫీల్డ్ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ మాట్లాడుతూ బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరం అని అలా చేస్తే చట్ట పరమైన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం బాలల అక్రమ రవాణా ఎలా జరుగుతుంది, ఎలా అడ్డుకోవాలి అని ముద్రించిన వాల్ పోస్టర్స్ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, ఉపాధ్యాయులు రవీంద్రనాథ్, గీత, యాకయ్య, శ్యాంసుందర్, గోపాలరావు, రమేష్, బాలబాలికలు పాల్గొన్నారు.

తెలంగాణకు కేసీఆర్ శ్రీరామరక్ష : బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా

నవతెలంగాణ-నడికూడ



మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో నుండి వివిధ పార్టీలకు చెందిన వారు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కేసీఆర్ శ్రీరామరక్షని, వారి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు మాయమాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని కోరారు. పరకాలలో ప్రతిపక్ష పార్టీల అడ్రస్ గల్లంతు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ లో చేరిన వారు లడే రవీందర్, ఆర్.ప్రశాంత్, బి.రఘయ్య, ఎ.అశోక్ , నరేష్, రాజు, గణేష్, ప్రశాంత్, సాయి, రణదీర్, విష్ణు సాయి, రాజేష్, రామారావు, రాములు, సాంబశివరావు, శ్రీనివాస్, సాంబశివుడు, రాజు, తిరుమాల్, దినేష్ తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొట్ల సంధ్య రవి, మండల పార్టీ అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో కారు విజయం ఖాయం : అరూరి విశాల్



నవతెలంగాణ-హసన్‌పర్తి

రాబోయే ఎన్నికల్లో కారు గెలుసుడు ఖాయమని ఉమ్మడి వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆరూరి విశాల్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తిలో బుధవారం బీఆర్ఎస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేష్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఆరూరి విశాల్ పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో తోటి నాయకులు,యువకులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం విశాల్ మాట్లాడుతూ గెలిచిన నాటి నుండి ప్రజల మధ్య ఉంటూ ప్రజాక్షేమం కోరే నియోజకవర్గ అభివద్ధి ప్రదాత ఆరూరి రమేష్‌కి ప్రజలు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా అవేవి పట్టించుకోకుండా నవంబర్ 30వ తారీకు నాడు 1వ నెంబర్ కారు గుర్తు మీద గుద్దుడు గుద్ది రమేష్ అన్నను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మ జిల్లా డైరెక్టర్ కందుకూరి చంద్రమోహన్, ఓయూ విద్యార్థి సంఘం నాయకుడు పెద్దమ్మ రమేష్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు కిరణ్, మార్కెట్ డైరెక్టర్లు వీసం సురేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ డైరెక్టర్ నేదునూరి కుమారస్వామి, వీసం కర్ణాకర్‌రెడ్డి, నాయకులు దీకొండ భిక్షపతి, వీసం రవీందర్‌రెడ్డి, బొక్క కుమార్, వేల్పుల రమేష్, తిరుపతి, జన్ను కిషన్, ఇమ్మడి రాజేందర్, జిర్ర అనిల్, మాటేటి కుమారస్వామి, పోతరాజు ప్రభాకర్, పావుశెట్టి వినయ్‌కుమార్, దూబల భాస్కర్, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సర్వం జగత్ స్మార్ట్ ఫోన్ మయం.. ఎన్నికల్లో స్మార్ట్ వర్క్ చేస్తున్న.. స్మార్ట్ ఫోన్

గల్లి నుండి ఢిల్లీ ముచ్చట్లు అరచేతిలో

సాఫ్ట్ వేర్ నుండి

పశువుల కాపరి వరకు అందుబాటులో సమాచారం

ఓటరన్న నాడి పట్టడంలో నాయకుల విఫలం..

ముఖ్య కారణం స్మార్ట్ ఫోన్...

కనిపించని కరపత్రాలు, వాగ్దానాల గోడపత్రికలు



నవతెలంగాణ-రాయపర్తి

ఎన్నికల సమరశకం మోగిందంటేనే కరపత్రాల పంపిణీ, వాగ్దానాల గోడపత్రికలు ఎక్కడ చూసినా కనిపిస్తుండేది.. ఇంటింటి ప్రచారంతో కార్యకర్తలు, నాయకుల హడావిడి ఉండేది.. కానీ కాలం మారింది..! ఎన్నికల ప్రచార సగం వంతు స్మార్ట్ ఫోనులోనే స్మార్టుగా జరుగుతుంది దాంతో సర్వం జగత్ స్మార్ట్ ఫోన్ మయం అన్నట్టుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ నాయకులు ఓటరన్న నాడి పట్టడంలో విఫలమవుతున్నారని స్పష్టంగా కనిపిస్తుంది.

ఎన్నికల రాజకీయ వేడి మొత్తం సామజిక మాధ్యమాల్లోనే కనిపిస్తోంది. పంచ్‌లు, కార్టూన్లు, స్పూఫ్ వీడియోలు, సర్వేలు, సవాళ్లు.. ఇలా ఎంతో సజన నిండిన కంటెంట్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విటర్, యూట్యూబ్ వంటి వేదికల ద్వారా ఈ కంటెంట్‌ను షేర్ చేస్తున్నారు. ప్రధానంగా తటస్థ ఓటర్లను ప్రభావితం చేయడమే దీని లక్ష్యమని నాయకులు అనుకుంటున్నారు. కానీ ఓటర్లు ఎలాంటి కంటెంట్ చేసి ఓటు వేస్తారు అనేది అంచనా వేయడం అతి క్లిష్టమైన పరిస్థితే అనుకోవచ్చు.. గల్లి నుండిఢిల్లీ వరకు ప్రతి ముచ్చట స్పష్టంగా స్మార్ట్ ఫోనులో క్షణక్షణం చూస్తుండడంతో మండలం, నియోజకవర్గ రాజకీయ విషయమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాలపై కూడా సామాన్యులకు అవగాహన ఉంది. దాంతో స్మార్ట్ ఫోన్ పట్టిన ఓటర్లు పైకి ఏ జెండా పట్టిన వారికి ఉన్న నీగూడమైన సమాచారంతో ఎవరికి ఓటు వేస్తారనేది రాజకీయ విశ్లేషకులు సైతం చెప్పలేకపోతున్నారు. గత ఎన్నికల్లో ఫోన్ లతో సమాచారం ఇవ్వడం మాత్రమే జరిగేది కానీ వర్తమాన కాలంలో టెక్నాలజీ పెరగడంతో సినిమా థియేటర్లో చూడవలసిన 70 ఎంఎం సినిమా అరచేతిలో చూస్తున్నారు. ఏసి రూములో కూర్చునే సాఫ్ట్ వేర్ మొదలు అడవిలో పశువులను కాచే కాపరి వరకు ప్రతి రాజకీయ విషయాన్ని క్షుణ్ణంగా అరచేతిలోని ఫోనులో 70 ఎంఎం క్లారిటీతో పరిశీలిస్తున్నారు చివరికి ఏ నాయకుడికి ఏ సినిమా చూపిస్తారో తెలియడం లేదు దానికి ముఖ్య కారణం స్మార్ట్ ఫోన్..! గతంలో ఓటర్లు నాయకుడి పట్ల ఉన్న విశ్వాసాన్ని బట్టి.. పాలన సామర్థ్యాన్ని బట్టి.. సహాయ నీయత బట్టి ఓటు వేసేవారు నేడు పరిస్థితి పూర్తిగా ఉల్టా పాల్టాగా మారింది. గెలుపు ఓటములు నిర్ణయించే ఎన్నికల సర్వే తీరు పూర్తిగా మారింది. జనాల దగ్గరికి వెళ్లి మాట్లాడే అవసరం లేదు, వారి మనసులో ఉన్న మాటను తెలుసుకునే అవసరం అస్సలు లేదు.

సోషల్ మాధ్యమాల్లో ఒక్క పోస్ట్ చేస్తే చాలు క్షణాల్లో ఎంతమంది ఏ నాయకుడికి ముగ్గు చూపుతున్నారు ఏ నాయకుడి పై ఎలాంటి అభిప్రాయం ఉందో స్పష్టంగా తెలుస్తోంది. దీనిలో మరో తిరకాసు ఉంది ఈరోజు సోషల్ మాధ్యమాల్లో ఒక అభిప్రాయాన్ని తెలిపిన వ్యక్తి మరుసటి రోజు అభిప్రాయాన్ని మార్చుకుంటున్నారు దాంతో సోషల్ మాధ్యమాల వ్యూహకర్తలకు కూడా ఓటరన్నల మస్తిష్కంలో ఏముందో అర్థం కావడం లేదు. ఏదేమైనాప్పటికీ ఈ ఎన్నికల్లో ఎన్నికల ఫలితాలను మార్చడంలో స్మార్ట్ ఫోన్ పాత్ర కీలకం కాబోతోంది.



అరూరికి మహిళల సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించడం కోసం మండ లంలోని చింతనెక్కొండ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, మాజీ ఎంపిటిసి దబ్బెట యాలాద్రి, నాగరాజుల ఆధ్వర్యంలో బుధవారం రమేష్ నివాస గృహంలో వంద మంది ఎస్సీ మహిళలు మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ క్రమంలో వారికి పార్టీ కండువాలు కప్పి రమేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

వివేక్‌పై ఐటీ దాడులు కక్షసాధింపే

నవతెలంగాణ-వర్ధన్నపేట

మాజీ ఎంపీ చెన్నూరు అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం వివేక్ పై మంగళవారం రోజున ఐటి దాడులు చేయడం వెనుక బిజెపి కక్ష సాధింపు లోభాగమేనని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుమ్మక్కై, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఇండ్లపై ఐటీ దాడులు జరగడం పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం త్రీవంగా ఖండిస్తున్నాం అన్నారు. ఈ విధంగా ఐటి అధికారులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తున్నారని ప్రజలకు అర్థమవుతుందని అన్నారు. సాధారణ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు ఓడిస్తారనే భయంతోనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులపై ఐటి అధికారుల తో దాడులు చేసినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



అన్ని వర్గాలకు అండగా దాస్యం వినయభాస్కర్

కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

అన్ని వర్గాలకు అండగా ఉన్న నేత దాస్యం వినయ్ భాస్కర్ అని కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. 60వ డివిజన్‌లో టీచర్స్ కాలనీ, బ్యాంక్ కాలనీల్లో బుధవారం ఇంటింటి ప్రచారంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేసి దాస్యం వినయ్ భాస్కర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ మేనిఫెస్ట్ ను ప్రజలకు వివరించారు. నియోజకవర్గానికి రూ.5 వేల కోట్ల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత దాస్యం వినయ్ భాస్కర్‌కే దక్కుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు రాజేశ్వర్ రావు, రాజిరెడ్డి, సుధీర్ రెడ్డి, కుమారస్వామి, రాజమౌళి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చట్టసభల్లో బహుజనుల ప్రాతినిధ్యం కావాలి

నవతెలంగాణ-హన్మకొండ

నూటికి 93 శాతం ఉన్న బహుజన వర్గాలు చట్టసభలకు ప్రాతినిధ్యం వహించాలని ఎంసిపిఐ(యు) హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్ రెడ్డి హంసా రెడ్డి అన్నారు. బుధవారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గం న్యూ శాయంపేటలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన ఎంసిపిఐ(యు) అభ్యర్థి ఎన్ గడ్డం నాగార్జున ప్రచార కార్యక్రమం న్యూ శాయంపేట లో ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి హాజరైన ఎన్ రెడ్డి హంస రెడ్డి మాట్లాడుతూ రాజకీయ,ఆర్థిక,సామాజిక సమన్యాయ సాధన కోసం బహుజన ప్రజానీకానికి భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు ద్వారా చట్టసభలకు వెళ్లాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అయినప్పటికీ దేశంలో రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని,దోపిడి వర్గ పార్టీలు ప్రజలను ఇంకా మోసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నాయని అలాంటి రాజకీయాలను ప్రజలు ఈ సాధారణ ఎన్నికలలో తిరస్కరించాలని బహుజనుల రాజ్యాధికార లక్ష్యంగా ఏర్పడిన అభ్యర్థులను గెలిపించాలని నిత్యం నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే వామపక్ష, కమ్యూనిస్టులు ఐక్యత కోరుకుంటూ నిత్యం నిరంతరం ప్రజా సమస్యల మీద పోరాడే ఎంసిపిఐ(యు) పార్టీని ఆదరించి అభ్యర్థి గడ్డం నాగార్జున గారి కెమెరా గుర్తుపై ఓటు వేసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ సమగ్ర అభివద్ధిని సాధించాలని ఓటర్ మహాశయులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు గాయి రామ్ మోహన్, బానేష్ మల్లేష్, గడ్డం సుధారాణి , సదనంధం కుమార్, సాయి, పాష.రామ్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నుండి బిఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-లింగాలగణపురం



మండల కేంద్రానికి చెందిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నీలం బిక్షపతి బుధవారం కడియం శ్రీహరి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, లింగాల గణపురం మాజీ జెడ్పిటిసి గోసాంగి కృష్ణయ్య, మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎదునూరు వీరన్న, కెమెడీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నేతలను కలిసిన నాయకులు

నవతెలంగాణ-పర్వతగిరి

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సిడబ్ల్యూసి బోస్ రాజ్, మాణిక్ రావు టాక్రే, ఏఐసీసీ అబ్జార్వర్ రవీంద్ర దాళ్వి, టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి, కర్ణాటక మాస్కి ఎమ్మెల్యే బస్వన్న గౌడ్, మాజీ వరంగల్ ఎంపీ సిరిసిల్లా రాజయ్య, మాజీ డీసీసీ అధ్యక్షులు జంగారాఘవ రెడ్డి తదితర నేత లను హైదరాబాద్ తాజ్ కష్ణ హెూటల్‌లో బుధవారం వర్ధన్నపేట నియోజక వర్గం పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామ కాంగ్రెస్ ముఖ్య నాయకులు తొర్రి పద్మ, మంకాల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ధోని సంపత్, గ్రామ పార్టీ అధ్యక్షులు తొర్రి కుమార్, ఉడుతల సంతోష్, తొర్రి కుమార్, పులి ప్రవీణ్, హేమ వీరేందర్, మంద రాజు, గుండారవి,వాకిటి రాజు,కొత్తపల్లి నాగరాజు, ఎస్కే హసీఫ్, ఒగ్గుమల ప్రశాంత్, కొత్తపల్లి రాకేష్, బొల్లా జగదీశ్‌లు ఉన్నారు.